ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 27 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 227 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్

కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీ



### కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో

# మైనార్టీలే కీలకం

మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను గెలిపించండి

మోడీ పరివారమో..గాంధీ పరివారమో తేల్చుకోండి

జాతీయ విద్యాదినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్11 (అక్షరం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని, ఒకటి



మోదీ పరివార్, రెండోది గాంధీ పరివార్ అని అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోందని, దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు మెరుగైన విద్య అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదని, సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. కానీ షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా చేసామని, అమీర్ అలీ ఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని, కార్పొరేషన్ పదవులు ఇచ్చామని

### రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన

# చర్యలు తీసుకోండి

కొనుగోళ్లు సాఫీగా సాగేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

అధికారులను సూచించిన సీఎం రేవంత్



**హైదరాబాద్,నవంబర్11(అక్షరం న్యూస్):** ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాంటి వ్యాపారులపై అవసరమైతే ఎస్సెన్సియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు దృష్టికి రావటంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని తెలిపారు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు జిన్నింగ్ మిల్లులు

# ఉల్లి మరింత ఘాటు

## కిలో రూ. 70 నుంచి రూ. 80

**న్యూఢిల్లీ, నవంబర్ 11 :** దేశంలో ఉల్లి ఘాటు మరింత పెరిగింది. నిన్న మొన్నటి వరకు హెూల్‌సేల్ మార్కెట్లలో రూ.40-60 పలికిన కిలో ఉల్లి ధర.. ఇప్పుడు ఏకంగా రూ.70-80కి చేరింది. దిగుబడి తగ్గడమే ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. ఆర్థిక రాజధాని ముంబై నగరాల్లో కిలో ఉల్లి ధర రూ.80గా ఉంది. దేశంలోని ఇతర నగరాల్లో కూడా ఉల్లి ధరలు ఇదేవిధంగా కొనసాగుతున్నాయి. ఉల్లితో పాటు ఇతర కూరగాయల ధరలు కూడా ప్రస్తుతం ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు ఇంట్లో వంట వండుకోలేని పరిస్థితి. చాలీచాలని జీతాలకు తోడు పెరుగుతున్న నిత్యావసర ధరలు



# ఇ- కార్ రేసింగ్ భయంలో కెటిఆర్

-రక్షణ కోసం ఢిల్లీకి పరుగెత్తాడు -కేటిఆర్ పై మంత్రి పొన్నం విమర్శలు


**హైదరాబాద్,నవంబర్11(అక్షరం న్యూస్):** హైదరాబాద్‌లో కార్ రేస్‌కు సంబంధించిన విచారణకు గవర్నర్ అనుమతి కోరామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేం ఎవర్నీ జైల్లో పెడతాం అనడం లేదన్నారు. ఈ కేసు రాగానే.. తన రక్షణ కోసం కేంద్రం వద్ద మోకరిల్లేందుకు కేటీఆర్ ఢల్లీ వెళ్లారని మంత్రి అన్నారు. అలా ప్రజల దృష్టిని మరలిస్తున్నారని మండిపడ్డారు. తనపై వస్తున్న ఆరోపణలు, కేసుల నుంచి తప్పించు కునేందుకే భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దిల్లీ టూర్‌కి వెళ్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిగా పోలీసుల విచారణకు కేటీఆర్ సహకరించాలన్నారు.ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.' కేంద్ర సహాయం కోసం కలిసి దిల్లీ వెళ్దామంటే.. ప్రతిపక్షాలు ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు మాత్రం



### ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి


# తప్పుకుంటా

## కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డిమాండ్





# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు



**న్యూఢిల్లీ, నవంబర్ 11 ):** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. గత పది రోజులుగా రాజధాని ప్రాంతంలో కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంది. సోమవారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచి అధ్వానంగా నమోదైంది. అదేవిధంగా నగరాన్ని పొగమంచు దట్టంగా ఆవహించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 9 గంటలకు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 349గా నమోదైంది. రాజధానిలోని కొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచి 400కి (తీవ్రమైన స్థాయి) పైనే నమోదైంది. బవానాలో ఏక్యూఐ 401, జహంగీర్‌పురిలో 412, ఆనంద్ విహార్‌లో 378, అశోక్ విహార్‌లో 379, ద్వారకా సెక్టార్ 8లో 356, ఇందిరా గాంధీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో 336, ముంద్కా ప్రాంతంలో 379, ద్వారకాలో 379, పంజాబీ బాగ్‌లో 385, ఆర్కే పురంలో 368, రోహిణిలో 383, వజీర్‌పూర్‌లో 391గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో గాలి నాణ్యత సూచీ 140తో మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ముంబై మహానగరాన్ని సైతం పొగ మంచు కమ్మేసింది.

## తెలంగాణలో 13మంది

# ఐఎఎస్‌ల బదిలీ

జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితి

బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ.శ్రీధర్

పర్యాటక శాఖకు స్మితా సబర్వాల్



## కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో

# మైనార్టీలే కీలకం

ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఇప్పటి వరకు సీఎంవోలో మైనారిటీ అధికారిని నియమించలేదని, మన ప్రభుత్వంలో సీఎంవోలో ఒక మైనారిటీ అధికారిని నియమించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మైనారిటీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. మోదీ పరివార్‌తో ఉండాలో.. గాంధీ పరివార్‌తో ఉండాలో మీరే నిర్ణయించుకోండన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృషి చేయాలని పిలుపిచ్చారు. దేశంలో కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహారాష్ట్రలో మహావికాస్ అగాడి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. దేశంలో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమించొద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని సీఎం

రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం 4శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని అన్నారు. వాటిని తొలగించేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించారు.మోదీ వర్గం గెలిస్తే మైనార్టీలకు రక్షణ ఉండదని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న మహారాష్ట్ర, జార్ఖండ్?లో ఉన్న స్నేహితులకు, బంధువులకు కాంగ్రెస్‌ను గెలిపించాలని చెప్పాలని కోరారు. మోసాల బజారులో ప్రేమ దుకాణం తెరిచేందుకే రాహుల్ గాంధీ కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని చెప్పారు. ఈ సందర్భంగా చార్మినార్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి, హిందూ, ముస్లిం భాయి భాయి అని చాటారని చెప్పారు. అప్పుడు మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ కూడా సద్భావన యాత్ర సందర్భంగా చార్మినార్ వద్ద జెండా ఎగరవేశారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం భారతదేశంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోతుందని అన్నారు. ప్రాంతీయ పార్టీల ముసుగులో షేర్వానీ వేసుకొని మీ మధ్య కూర్చొని బిర్యానీ తిన్నవాళ్లను నమ్మొద్దంటూ పరోక్షంగా కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఇక్కడ గెలిచిన వాళ్లు ఢిల్లీ వెళ్లి మోదీకి మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలు గెలువాలని అన్నారు.

## రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన

# చర్యలు తీసుకోండి

ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి కొనుగోళ్ల నిలిపివేతకు సంబంధించి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీసీఐ సీఎండీకి లేఖ రాశాయి. పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అమలు చేస్తున్న అడ్డదిడ్డ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నాయి.

ఈ సీజన్‌లో తెలంగాణలో రైతుల నుంచి పత్తి కొనుగోలుపై సీసీఐ ఎన్నడూ లేని విధంగా కొర్రీలు పెడుతున్నది. రెండు రోజుల క్రితం సీసీఐ తీసుకున్న నిర్ణయం ఇటు మిల్లులకు, అటు రైతులకు శరాఘాతంగా మారింది. మొన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 318 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేసేది. కానీ శనివారం నుంచి సీసీఐ ఈ విధానాన్ని ఎత్తేసి కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. దీని ప్రకారం ఒక జిల్లాలోని మిల్లులకు ఎల్1, ఎల్2, ఎల్3.. ఇలా క్రమసంఖ్యను కేటాయిస్తుంది. క్లస్టర్ల వారీగా విభజించి మొదటి మిల్లులో సామర్థ్యం మేరకు కొనుగోళ్లు పూర్తయిన తర్వాతే మరో మిల్లులో కొనుగోళ్లు ప్రారంభిస్తుంది. అప్పటి వరకు మిగిలిన మి ల్లుల్లో ఎలాంటి కొనుగోళ్లు ఉండవు. సీసీఐ పత్తి కొనుగోలులో ఇష్టారీతిగా కొర్రీలు పెడుతూ తెలంగాణ రైతులను ఇబ్బంది పెడుతుంటే బాధ్యతగా వ్యవహరించాల్సిన మార్కెటింగ్ శాఖ చేష్టలుడిగి చూస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సచివాలయానికి, మార్కెటింగ్ శాఖకు తిరగడానికే సరిపోతున్నారని, క్షేత్రస్థాయిలో పరిస్థితిని చక్కదిద్దడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పత్తి కొనుగోలులో రైతుల ఇబ్బందులు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. సచివాలయంలో కూర్చొని సమీక్షలు చేసినంత మాత్రాన సమస్యలు పరిష్కారమవుతాయా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ వెళ్లి సీసీఐ అధికారులను కలిసి తేమ శాతం సడలింపుపై, కొత్తగా అమలు చేస్తున్న నిబంధనల తొలగింపుపై ఎందుకు విజ్ఞప్తి చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు.

## ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి

# తప్పుకుంటా

బెంగళూరు, నవంబర్ 11 : కర్ణాటక ఎక్సైజ్ శాఖలో రూ. 700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ .. ఆ ఆరోపణలను నిరూపించాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ సవాల్ విసిరారు. ఆరోపణలు నిజమని రుజువైతే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. నిరూపించలేకపోతే మోదీ రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, రెండు రోజుల క్రితం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీ మాట్లాడుతూ.. కర్ణాటక ఎక్సైజ్ శాఖలో భారీ కుంభకోణం జరిగిందని, ఆ సొమ్మును మహారాష్ట్ర, ఝార?ండ్‌లో ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ వాడుకుంటోందని ఆరోపించారు. 'ఎక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. ఆ రాష్ట్రం కాంగ్రెస్ రాజ కుటుంబానికి డబ్బులు అందించే ఏటీఎంగా మారిపోతుంది. ఇప్పుడు కాంగ్రెస్ రాజ కుటుంబానికి తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు ఏటీఎంలుగా మారిపోయాయి. మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతుంటే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ వసూళ్లకు పాల్పడుతున్నది. మహారాష్ట్రలో ఎన్నికల కోసం తెలంగాణ, కర్ణాటకలో వసూళ్లు రెట్టింపయ్యాయని ప్రజలు చెప్తున్నారు. కర్ణాటకలోని లిక్కర్ వ్యాపారుల నుంచి రూ.700 కోట్లు వసూలు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి.' అని మోదీ ఆరోపించారు. ఈ నేపథ్యంలో మోదీ ఆరోపణలను సీఎం సిద్ధరామయ్య ఖండించారు. నిధుల దుర్వినియోగం జరగలేదని స్పష్టం చేశారు. ఈ దేశ ప్రధాని ఇంత అబద్ధాలు చెప్పడం చూసి ఆశ్చర్యపోయానన్నారు. 'మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం చేస్తూ.. కర్ణాటక కాంగ్రెస్ ఎక్సైజ్ శాఖలో కుంభకోణానికి పాల్పడిందని మోదీ ఆరోపించారు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల్లో ఖర్చుచేసేందుకు రూ.700 కోట్లు సమీకరించిందని ఆయన పేర్కొన్నారు. ఈ దేశ ప్రధాని ఇంత అబద్ధాలు చెప్పడం చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. ఈరోజు నేను ప్రధానికి ఓ సవాల్ విసురుతున్నా. ఆయన చేసిన ఆరోపణలను నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా. నిరూపించకపోతే ఆయన పాలిటిక్స్ నుంచి తప్పుకోవాలి' అని సిద్ధరామయ్య అన్నారు. కాగా, కర్ణాటక వైన్ మర్చెంట్స్ అసోసియేషన్ ఇటీవల ఎక్సైజ్ విభాగంపై తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా మంత్రి ఆర్‌బీ తిమ్మాపూర్‌ను లక్ష్యంగా చేసుకుంది. లైసెన్సులు మంజూరు చేసేందుకు, ట్రాన్స్‌ఫర్ల కోసం రూ. 30 లక్షల నుంచి రూ. 70 లక్షలు వసూలు చేస్తున్నట్టు ఆరోపించింది. గత ఏడాది కాలంలో ఇలా 1000 లైసెన్సులను అక్రమంగా కేటాయించారని, ఫలితంగా రూ. 300–700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించింది.

# తెలంగాణ ఏమీ కోల్పోలేదు

### ఓ నలుగురి ఉద్యోగాలు మాత్రమే పోయాయి

### కెసిఆర్ వ్యాఖ్యలపై సిఎం రేవంత్ సెటైర్లు

### ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత

హైదరాబాద్,నవంబర్11: గత ప్రభుత్వ పెద్దలు నిరుద్యోగుల గురించి ఎప్పుడూ ఆలోచించ లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఏమీ కలో÷–పోలేదని, ఓ కుటుంబంలో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్‌లో ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు గతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ బాట పట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ పోరాట నేపథ్యమే ఉద్యోగాలని అన్నారు. సొంత రాష్ట్రంలో జాబ్ నోటిఫికేషన్లు వస్తాయని వారు ఆశించారన్నారు. కానీ గత పదేళ్లలో నిరుద్యోగులను దగా చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించామన్నారు. నియామకాల ప్రక్రియ త్వరగా చేపట్టేలా పర్యవేక్షించామని వివరించారు. నిరుద్యోగుల కు నియామక పత్రాలు అందించడం నాకు సంతృప్తిని ఇస్తుందని అంటూ.. గత పాలకులు వాళ్ల ఉద్యోగాల గురించి మాత్రమే ఆలోచించారని మండిపడ్డారు. వారే తెలంగాణ ఎంతోకోల్పోయిందని అంటున్నారని మండిపడ్డారు. కొందరు డ్రగ్స్ తీసుకుంటూ దొరికినా మమ్మల్ని పట్టుకోవద్దని దబాయిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇలాంటి దగుల్బాజీ పనులు చేస్తే ఎలా అన్నారు. ఫామ్‌హౌస్‌లో కొందరు మద్యం తాగి దీపావళి చేసుకుంటున్నారు. 10 నెలల్లో ఏం కోల్పోయిందో ప్రజలు తెలుసుకున్నారని ఒక పెద్దాయన అంటున్నారు. తెలంగాణ ఏం కోల్పోలేదు.. పెద్దాయన ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు. చిచ్చుబుడ్లకు బదులు సారా బుడ్లతో కొందరు దీపావళి చేసుకున్నారు.

గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ఒక్కటైనా కట్టిందా? అలాంటి స్కూల్ నిర్మించలేదు కానీ.. ఆయన మాత్రం 10 ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. 2011లో రాష్ట్రంలో చివరిసారిగా గ్రూప్–1 పరీక్ష నిర్వహించారు. సుమారు 13 ఏళ్ల పాటు నిర్వహించలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుబట్టి గ్రూప్–1 పరీక్షలు నిర్వహించాను. త్వరలో నియామక పత్రాలు అందజేస్తాను. అసెంబ్లీకి వచ్చి సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నేత బాధ్యత. ఆయన అసెంబ్లీకి రావాలని మేం అడుక్కోవాల్సిన పరిస్థితి ఉందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ఇవాళ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏం కోల్పోయిందో ప్రజలు గుర్తించాని అన్నారు. ఇకపోతే..నెలకొక సారి అయినా ఉన్నత ఉద్యోగంలో ఉన్నవాళ్లు స్వంత ఊర్లకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వెనుకబడ్డ వారి సమస్యలు అడిగి తెలుసుకోండని.. స్ఫూర్తి కలిగించండన్నారు. 'లీడర్ అంటే లీడ్ చేసే వాడు. కానీ గృహ ప్రవేశాలు అంటూ దావత్ లు చేసుకుంటున్నామని బయటకు చెప్తున్నారు. పోలీస్, రవాణా శాఖ వాళ్ళకి సూచిస్తున్న..నిన్న ఒక పెద్దయన చాలాకాలం తర్వాత బయటకి వచ్చి, జనం నష్ట పోయారు అంటాడు. నష్ట పోయింది మీ 4 నలుగురుకి ఉద్యోగం పోయింది అది మాత్రమే నష్టం. కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం వినియోగించుకుని మహిళలు బస్సులు ఎక్కుతున్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షలు వినియోగించుకుంటూ వైద్యం చేసుకుంటున్నారు.' అని సీఎం వ్యాఖ్యానించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు.

500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణాను అడ్డుకోవడం లో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రూప్ 1 పరీక్షలను 12 ఏళ్లుగా నిర్వహించలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 563 మందికి నోటిఫికేషన్ ఇచ్చాం అన్నారు.బడి దొంగలను చూశాం.. కానీ అసెంబ్లీకి రాని వారిని చూడలేదు. రెండవ సారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండవ విడత జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తాం.' అని సీఎం తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణా ను అడ్డుకోవడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది.

## యమున నదిలో కలుస్తున్న వ్యర్థాలు

### స్నానాలకు దిగిన వారికి వ్యాధులు ప్రబలే అవకాశం

### హెచ్చరిస్తున్న నిపుణులు

న్యూఢిల్లీ,నవంబర్ 11 : యమున నదిలో మునిగితే పుణ్యం రావడం దేవుడెరుగు.. రోగాల బారీన పడే అవకాశం ఉందని నిపుణలు హెచ్చరిస్తున్నారు. ఈ నీటిని చూస్తే హిమనీనాదాల్లోని గడ్డ కంటిన మంచుపలకాలు గుర్తుకువస్తున్నాయా లేదా ఏదైనా భారీ సినిమా కోసం వేసిన స్పెషల్ ఎఫెక్ట్‌లా కనిపిస్తోందా. అయితే మీరు పొరపడినట్లే. నీలి నింగిలో కదలాడుతున్న తెల్లటి మేఘాలు కావు ఇవి. హిమగిరుల్లో కరుగుతున్న మంచుకాదు ఇది. యమునా తీరానా నల్లటి నీటిలో తెల్లగా తేలియాడుతున్న విషపు నురుగులు ఇవి. నమ్మశక్యం కాకున్నా ఇది నిజం. యమునా నదీలో ప్రవహిస్తున్న అత్యంత విషపు నురుగులు ఇవి. పుణ్యనదుల్లో ఒకటైన యమునా జలాలు అత్యంత కలుషితంగా మారాయనడానికి ప్రత్యేక సాక్ష్యాలు ఇవి. పరిశ్రమల నుంచి విడుదలైన వ్యర్థాలు నదిలో కలుస్తుండటంతో విషపు నురుగులు తేలియాడుతున్నాయి. 90 శాతం వ్యర్థ జలాలు, 58 శాతం వ్యర్థాలు యమునా నదిలో కలుస్తున్నాయి. శుద్ధీ చేయని మురుగు నీటిని కూడా యమునలోకే వదిలేస్తున్నారు. మురుగు నీటిలో పాస్ఫేట్, ఆమ్లాలు ఉంటాయి. ఇవే విషపూరిత నురుగుగా ఏర్పడటానికి కారణమవుతుంది. ఈ కారణంగానే కొన్ని రోజులుగా యమునా నదిలో భారీగా నురుగులు వస్తున్నాయి. యమునా నదికి పురాణాల్లోనూ ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఇది హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ గుండా ప్రవహిస్తూ ప్రయాగ వద్ద గంగా నదిలో కలుస్తుంది. గంగా నదికి ఎలాంటి పవిత్రత ఉందో అంతే పవిత్రత, పవనత యమునకు వచ్చాయి. అందుకే గంగా తర్వాత యమునాను పలుకుతారు. అలాంటి పుణ్యనది ఇప్పుడు కాలుష్యానికి అడ్డాగా మారింది. ఒకప్పుడు యమునాలో మునిగితే పుణ్యం వచ్చేది. కానీ ఆ పుణ్యం కోసం మయునాలో మునిగిన వారు అనారోగ్యం పాలవుతున్నారు. ఇప్పటికే వాయు కాలుష్యంతో కకావికలమైన ఢిల్లీవాసులను ఇప్పుడు నీటి కాలుష్యం భయపెడుతోంది. దేశ రాజధాని గుండా ప్రవహించే మయునా నది కాలుష్య కాసారమవుతూ విషాన్ని విరజిమ్ముతోంది. నదిలో కలిసిన రసాయనాల నురుగులుగా తేలుతున్నాయి. నదిలోని నీరు కూడా కనిపించనంత మందంగా రసాయనాల నురుగులు అలుముకున్నాయి. నది మొత్తాన్ని ఆక్రమించేశాయి. ఫ్యాక్టరీల నుంచి మురుగు నీరు, వ్యర్థాలను వదులుతుండటంతో యమునా నదిలో విషపూరితమైన తెల్లటి నురగ ప్రవహిస్తోంది. ఇక కార్తీక మాసం సందర్భంగా ఉత్తర భారతంలో నిర్వహించే ఛత్ పూజలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పూజల్లో భాగంగా గంగా, యమునా నదుల్లో పుణ్య స్నానాలను ఆచరించి సూర్యభగవానుడికి పెద్ద సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహిస్తారు.



## ఇ- కార్ రేసింగ్ భయంలో కెటిఆర్

కేటీఆర్ దిల్లీకి పరుగెడుతున్నారు. దిల్లీకి వెళ్లి 'అమృత్' పథకంపై ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ చెబుతున్నారు. అమృత్ పథకంలో అవినీతి జరిగితే కేంద్రానికి ఫిర్యాదు చేయవచ్చు. కానీ, మీ మీద జరిగే విచారణను తప్పించు కునేందుకే దిల్లీ వెళ్తున్నట్లు తెలుస్తోంది. విచారణకు సహకరించండి.. మీ చిత్తశుద్ధి నిరూపించుకోండి. ఈ నెల 14 నుంచి ఏడాది పాలన విజయోత్సవాలు జరుపుతాం. ప్రభుత్వ విజయాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రతి మంచి పనిని ప్రజలకు వివరిస్తాం. రవాణాశాఖకు మరింత గౌరవం పెరిగేలా చర్యలు తీసుకుంటాం. త్వరలోనే తెలంగాణ రవాణాశాఖ లోగోను విడుదల చేస్తాం అని పొన్నం వెల్లడించారు.

## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్

**హైదరాబాద్,నవంబర్11(అక్షరం న్యూస్):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ బాట పట్టనున్నారు. మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. అందులోభాగంగా దేశ రాజధాని ఢిల్లీలోని ఏఐసీసీ పెద్దలతో ఆయన సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలను ఏఐసీసీ ముఖ్య నేతలకు సీఎం రేవంత్ వివరించనున్నట్లు సమాచారం. మరోవైపు సీఎం రేవంత్ మళ్లీ హస్తినకు పయనం కావడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు షెడ్యూల్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఢిల్లీ టూర్.. రాష్ట్ర పార్టీ నేతల్లో తీవ్ర ఆసక్తికరంగా మారింది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరుపున బరిలో దిగేందుకు చాలా మంది ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో ఆయా ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## ఉల్లి మరింత ఘాటు

మరింత భారంగా మారాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లపై ప్రభావం చూపుతున్నాయని చెబుతున్నారు. ఉల్లితోపాటు వెల్లుల్లి ధర కూడా రెట్టింపు కావడంతో కుటుంబ బడ్జెట్‌ను దెబ్బతీస్తున్నదని కొనుగోలుదారులు వాపోతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కూరగాయల ధరలను తగ్గేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## తెలంగాణలో 13మంది

# ఐఏఎస్‌ల బదిలీ

**హైదరాబాద్,నవంబర్11(అక్షరం న్యూస్):**

తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబరితిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఇ.శ్రీధర్‌ను నియమిస్తూనే....దేవాదాయ శాఖ కమిషనర్‌గా ఇ. శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పర్యాటకం, సాంస్కృతిక, యువజన సర్వీసులు కార్యదర్శిగా స్మిత సబర్వాల్‌ను నియమించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో స్మిత సబర్వాల్ కొనసాగనున్నారు. మహిళ, శిశు సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా అనిత రామచంద్రన్, రవాణాశాఖ కమిషనర్‌గా కె. సురేంద్ర మోహన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా సీహెచ్ హరికిరణ్, ట్రాన్స్ కో సీఎండీగా డి. కృష్ణ భాస్కర్ నియమిస్తూనే డిప్యూటీ సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతల్లో కృష్ణభాస్కర్ కొనసాగనున్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోగా శివశంకర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్‌గా

సృజన, ఇంటర్ బోర్డు కార్యదర్శిగా ఎస్. కృష్ణ ఆదిత్యలు నియమితులయ్యారు.

## బిసిల గురించి మాట్లాడే అర్హత లేదు

### కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ పొన్నం

రాజన్న సిరిసిల్ల,నవంబర్11

బీసీలకు కాంగ్రెస్ ఒక్క హామీని నెరవేర్చలేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అసలు బీసీల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు. కార్తీక సోమవారం సందర్భంగా వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న సమగ్ర కుటుంబ సర్వే ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు కాదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి, కార్యనిర్వాహక పదవి , ప్రతిపక్ష పదవి బీసీ లకు, ఎస్సీలకు ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న కుల సర్వే దేశ వ్యాప్తంగా జరగాలని డిమాండ్ ఉందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు సర్వేపై అక్కడక్కడా అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రభావితం కావద్దని ప్రజలను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. వేములవాడ రాజన్నను మంత్రి పొన్నంతో పాటు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు దర్శించుకున్నారు.

బీసీలను వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. దీంతో కెటిఆర్ వ్యాఖ్యలపై పొన్నం మండిపడ్డారు.

## ప్రధాని మోడీతో కలసి పనిచేయడం అదృష్టం

### మోడీ గురించి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు

ముంబయి,నవంబర్11: ప్రధాని మోడీతో కలసి పనిచేయడం అదృష్టమని ప్రధాని నరేంద్రమోదీ గురించి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన తమ 'డిమాండింగ్ బాస్' అని అన్నారు. ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రధానితో జరిగే సమావేశాలు ఏవిధంగా ఉంటాయో వివరించారు. 'నిత్యం ప్రధాని మోదీతో మంత్రులకు సమావేశాలు జరుగుతుంటాయి. ఆయనతో సమావేశం అంటే చర్చించే విషయంపై కచ్చితమైన డేటాతో రావాల్సిందే. ఎందుకంటే, ఆ విషయంపై ఆయనకు పూర్తి అవగాహన ఉంటుంది. ప్రతి అంశంపై క్షుణంగా చర్చిస్తారు. ఆయన నిజాయతీ గల వ్యక్తి. ప్రధాని మా డిమాండింగ్ బాస్. నిజంగా ఆయనతో కలిసి పనిచేయడం నాకు ఎంతో ఆనందంగా ఉంటుంది' అని పేర్కొన్నారు. 'ఉక్రెయిన్– రష్యా యుద్ధం వేళ భారతీయ విద్యార్థులను రక్షించేందుకు ఎంతో కృషి చేశారు. అక్కడ ఉన్నవారికి ఎలాంటి హాని కలగకుండా స్వదేశానికి తీసుకురావాలంటూ మమ్మల్ని ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది దేశాధినేతలతో భారత్ సత్సంబంధాలు ఏర్పరుచుకుంది. ట్రంప్ సహా ఒబామా, జోబైడెన్‌ల హయాంలో అమెరికాతో స్నేహబంధం కొనసాగుతోంది. ఎంతమంది నేతలు మారినా ఆ దేశంతో బంధం స్థిరంగా ఉంది. అందుకు ప్రధాని మోదీనే కారణం' అని జైశంకర్ అన్నారు. మరోవైపు.. ముంబయిలో నిర్వహించిన ఇండియా–రష్యా బిజినెస్ ఫోరంలో పాల్గొన్న విదేశాంగ మంత్రి ప్రసంగించారు. భారత్–రష్యా పరిష్కరించుకోవాల్సిన సమస్యలు చాలా ఉన్నాయన్నారు. ప్రతిపాదిత ఇండియా–యురేషియన్ ఎకనామిక్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందంపై చర్చలను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. బ్యాంకింగ్, పేమెంట్, రవాణా సవాళ్లు, బీమా, మార్కెట్ ప్రవేశాలు తదితర సమస్యలకు పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం 66 బిలియన్ డాలర్లుగా ఉన్న ద్వైపాక్షిక వాణిజ్యం.. 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల లక్ష్యానికి చేరుకోవాలన్నారు. అందుకు ఇరుదేశాల మధ్య సమస్యలను త్వరగా పరిష్కరించుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్ కూడా పాల్గొన్నారు.

## గోడకూలి ఇద్దరు వ్యక్తులు మృతి

మెదక్,నవంబర్11: కోళ్లఫారం గోడకూలి ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనలో మరో ఇద్దరు తీవ్రగాయపడ్డారు. ఈ సంఘటన మెదక్ జిల్లా, చిన్నశంకరంపేట మండలం, కామారం గిరిజన తండాలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధి కామారం తండా పంచాయతీలో కోళ్లఫారం నిర్మాణంలో జార్ఖండ్ రాష్ట్రం, బాస్నా గ్రామం గంజ్ వలస కూలీలు పనులు చేస్తున్నారు. సోమవారం గోడకూలింది. కూలిన సిమెంట్ ఇటుకలు యువకులపై పడడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నీటి సమస్య పరిష్కరించకపోతే ధర్నా చేస్తాం

**హైదర్గూడా లో మంచినీటి కటకట**
**- పరిష్కరించడంలో వైఫల్యం చెందుతున్న అధికారులు**
**- చర్యలు తీసుకోవాలని కోరినా మౌనంగా జలమండలి విభాగం**
**- కేవలం అరగంటతో నీటి సరఫరా సరిపెడుతున్న యంత్రాంగం**
**- చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 11/ అక్షరం న్యూస్ :**
అత్తాపూర్ డివిజన్ పరిధిలో నీటి కటకటతో ప్రజలు అల్లాడిపోతున్నారు. డివిజన్ పరిధిలోని గుమ్మకొండకాలనీలో నీటి సమస్య నిత్యకృత్యమైంది. నాలుగు నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నట్లు తెలిపారు. గతంలో రెండు గంటలు నీళ్లు వదిలి ఇప్పుడు 30 నిముషాలు కూడా వదలడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఈ మేరకు జలమండలి మేనేజర్ శ్రావ్య రెడ్డికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలుపుతున్నారు. నీటి సమస్య పరిష్కరించకపోతే ధర్నాకు దిగుతామని స్థానికులు తెలుపుతున్నారు. వివరాల ప్రకారం.. అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ గుమ్మకొండ కాలనీలో దాదాపుగా నాలుగు నెలల నుంచి మంచినీటి సరఫరా లేకప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో రెండు గంటల పాటు మంచినీరు సరఫరా ఉండేదని, గత మూడు నెలల నుండి సరిగా మంచినీరు రాకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా మంచినీరు సమయాన్ని అరగంట పాటే సరఫరా చేస్తున్నారని తెలిపారు. అదే గ్రామానికి చెందిన పలు బస్తీలలో అధికారులు, పార్టీ నాయకులు ఉన్న కాలనీలలో బస్తీలలో మాత్రం రెండున్నర నుండి మూడు గంటల వరకు నీటి సరఫరా చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అ ధికారులు స్పందించకపోతే త్వరలోనే కాలనీవాసులంతా చర్చించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ లో ఫిర్యాదు చేస్తామని స్థానికులు తెలుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రోడ్డుపై బైఠాయించి ధర్నాకు సిద్ధమవుతున్నామని కాలనీవాసులు హెచ్చరించారు.

# పంద్రాగస్టు నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పూర్తి.....

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,**
**చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా**
**రఘునాధపాలెం మండలానికి సాగునీటి వసతి...**
**మార్చి 2025 నాటికి రేచర్ల (ఏలూరు) వరకు**
**జాతీయ రహదారి పూర్తి చేయాలి...**
**మంచుకొండ ఎత్తిపోతల పథకం, ఖమ్మం ఔటర్ రింగ్ రోడ్డుపై**
**మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల...**





**ఖమ్మం /తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లాలో సాగునీటి వసతి లేని రఘునాధపాలెం మండలానికి రాబోయే పంద్రాగస్టు నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి సరఫరాకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి అల్లిపురం ధంసలాపురం మధ్యలో ఉన్న ఖమ్మం ఔటర్ రింగ్ రోడ్డు ప్రదేశంలో ఖమ్మం జిల్లాలో నూతన రోడ్ల నిర్మాణ అంశంపై మీడియా సమావేశం నిర్వహించారు.ఖమ్మం జిల్లా నుంచి పరిసర ప్రాంతాలకు నూతనంగా వేయబోతున్న జాతీయ రోడ్ల వివరాలను నేషనల్ హైవే సంస్థ మేనేజర్ దివ్య ముందుగా తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, గతంలో తాను మంత్రిగా పనిచేసిన సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని దాదాపు 45 మండలాలకు సాగునీటి సరఫరా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి గుర్తు చేశారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో భక్త రామదాసు ప్రాజెక్టుతో

70 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చామని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపల్లి మండలంలో సాగునీటి వసతి లేదని, ఎత్తైన ప్రాంతంలో ఉన్నందున సాగర్ నుంచి 66.33 కోట్లతో మంచుకొండ ఎత్తిపోతల పథకం మంజూరు చేశామని, వి.వెంకటాయపాలెం గ్రామం దగ్గర 13 కిలోమీటర్ల వద్ద పంపు ఏర్పాటు చేసి మంచుకొండ ఎత్తిపోతల ద్వారా రఘునాధపాలెం మండలంలోని 30 చెరువులకు సాగర్ నీటి సరఫరా చేస్తామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులకు టెండర్లు వారం రోజులలో పిలిచి రాబోయే స్వాతంత్ర్య దినోత్సవం నాటికి పనులు పూర్తి చేసి మండలానికి సాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సాగునీటి సరఫరా ద్వారా రఘునాధపాలెం మండలంలో మరింత హార్టికల్చర్ పంట విస్తరిస్తుందని అన్నారు.

హైదరాబాదు నుంచి విశాఖపట్నం కారిడార్ లో భాగంగా సూర్యాపేట, ఖమ్మం వరకు నాలుగు లైన్ల హైవే నిర్మాణం పూర్తి చేశామని, ప్రస్తుతం ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ నాలుగు లైన్ల హైవే మొత్తం 165 కిలోమీటర్లు 5 ప్యాకేజీ లలో చేపట్టడం జరిగిందని అన్నారు. మన ఖమ్మం జిల్లాలో మొదటి ప్యాకేజీ క్రింద 772 కోట్లతో 33 కిలోమీటర్ల తల్లంపాడు నుంచి సోమవరం వరకు రోడ్డు పనులు 60 శాతం, రెండవ ప్యాకేజ్ క్రింద 637 కోట్లతో 29 కిలోమీటర్ల మేర సోమవారం నుంచి చింతగూడెం వరకు చేపట్టిన హైవే పనులు 62 శాతం, మూడవ ప్యాకేజీ క్రింద చింతగూడెం నుంచి రేచర్ల (ఏలూరు) వరకు 804 కోట్లతో చేపట్టిన 42 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు 66 శాతం పూర్తయ్యాయని, వచ్చే మార్చి 2025 నాటికి హైవే నిర్మాణ పనులు వంద శాతం పూర్తి కావాలని, హైవే పూర్తయ్యే సమయానికి ఆర్.ఓ.బి. కూడా పూర్తి కావాలని, ఆ దిశగా రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.నాగపూర్ అమరావతి జాతీయ రహదారి ఎన్ హెచ్- 163జీ లో భాగంగా ఖమ్మం నుంచి విజయవాడ వరకు 2154 కోట్లతో 90 కిలోమీటర్లు, వరంగల్ నుండి ఖమ్మం 2300 కోట్లతో 108 కిలోమీటర్ల జాతీయ రహదారి పనులు ఇటీవల ప్రారంభమయ్యాయని, వీటిని నిర్దేశిత రెండు సంవత్సరాల్లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఖమ్మం నుంచి కురవి రోడ్, కురవి నుంచి అమరావతి రోడ్డు కనెక్టివిటి వస్తే ఖమ్మం పట్టణానికి రింగ్ రోడ్డు పూర్తవుతుందని, అమరావతి రోడ్డుకు సర్వీస్ రోడ్లు వేసే ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ అంశాలపై మంత్రి సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదపు బాధితులకు ఆర్థిక తోడ్పాటును అందించిన ఎమ్మెల్యే తెల్లం





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 11/ అక్షరం న్యూస్ :**
అగ్ని ప్రమాదపు బాధితులకు ఆర్థిక తోడ్పాటును అందించిన "ఎమ్మెల్యే తెల్లం" భద్రాచలం : బాధిత కుటుంబాలకు భరోసాగా నిలిచిన వైనం. దుమ్ముగూడెం మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలోని ఇద్దరు నిరుపేదలకు మిడియం రాజేష్- మిడియం సవిత సంబంధించిన గడ్డిళ్ళు ప్రమాదపుశాత్తు పూర్తిగా ధ్వంసమై సర్వమూ కోల్పోయి కట్టుబట్టలతో అభాగ్యులగా నిలిచిన సంఘటన చోటుచేసుకొనగా.విషయం తెలుసుకున్న ప్రజానాయకులు ఎమ్మెల్యే నియోజకవర్గ "పరిధిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ" వారి సహకారంతో సదురు భాదితులకు తక్షణసాయంగా అవసరపడే ఇంటిసామాగ్రి నిత్యవసర సరుకులు మరియు కొంత నగదు'ను అందిస్తూ.త్వరలోనే మంజూరుకానున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకాశం కల్పిస్తామని చెబుతూ "మానవత్వానికి ప్రతీకగా సేవాదాతృత్వం" చాటుకున్న స్థానిక శాసనసభ్యులు ప్రజాసేవకులు తెల్లం వెంకటరావు" ఈ కార్యక్రమంలో. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి సూర్యనారాయణ, నాగేశ్వరరావు దుమ్ముగూడెం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు- లచ్చిగూడెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోంది..

**మళ్ళీ శ్రీ రాముడి పాలన వచ్చే రోజులు ముందే ఉన్నాయి - ఎమ్మెల్సీ తాత మధు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 11 /అక్షరం న్యూస్ :**
రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోంది మళ్ళీ శ్రీ రాముడి పాలన వచ్చే రోజులు ముందే ఉన్నాయి. ఖచ్చితంగా తెలంగాణ లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు..పాలన వదిలి పక్క రాష్ట్రలలో ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి. మంత్రులు అసలు రాష్ట్రంలో పాలన ఉందా... అని ప్రజలు ఆలోచిస్తున్నారు...పార్టీ నుండి వెళ్లిన ఎమ్మెల్యేలు. నాయకులు ఎందుకు వెళ్లారో అని తలలు పట్టుకుంటున్నారు... పార్టీ నుండి వెళ్లిన ఎవరిని తీసుకోము... ప్రజలు మా వెంటే ఉన్నారు..మూసి నది అని తిరుగుతూ టైమ్ పాస్ చేస్తున్న ముఖ్యమంత్రి.. రైతులకు రైతుబంద్ లేదు.. భీమా లేదు. రైతాంగానికి నోట్లో మట్టికొట్టిన కాంగ్రెస్.. కేవలం కేసీఆర్ ని తిట్టి పెద్దోడిని అవ్వాలని మంత్రులు చూస్తున్నారు..డైవర్షన్ రాజకీయాలకు కేరాఫ్ కాంగ్రెస్... పార్టీని ముందుకు తీసుకొని ప్రజల రావాల్సిన హక్కుల కొరకు పోరాటం చేస్తాం.. ఇచ్చిన హామీలు అమలుకు పోరాటం చేస్తాం... లక్షలాది కార్యకర్తల సమూహమే గులాబీ సైన్యం.. భద్రాచలం లో పాత్రికేయుల సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్... పాత్రికేయుల సమావేశంలో సీనియర్ నాయకులు మానే రామకృష్ణ. మండల కన్వీనర్ ఆకోజు సునిల్ కుమార్. కో కన్వీనర్ రేపకా పూర్ణ చందర్ రావు. బూర్గంపాడు సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు. వల్లూరు పల్లి వంశీకృష్ణ. రామకొండ రెడ్డి . మండల నాయకులు కోలా రాజు. ఐనాల రామకృష్ణ. దానియేలు ప్రదీప్. శివ. యువరాజ్. అంబటికర్ర కృష్ణ. రమేష్. తదితరులు ఉన్నారు

## అధికారులు జవాబీదారుగా ఉండాలే...

**ప్రజావాణిలో 65 దరఖాస్తులు స్వీకరణ**
**రానున్న ప్రజావాణిలో ఏ ఏ శాఖ వద్ద ఎన్ని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయో తెలుపాలి..**
**అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ బ్యూరో, నవంబర్11(అక్షరం న్యూస్):**
అధికారులు జవాబీదారుగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు.
జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి అదనపు కలెక్టర్ 65 దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు. రానున్న ప్రజావాణిలో ఏ ఏ శాఖ వద్ద ఎన్ని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయో తెలుపాలని ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులుధరణి 17, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు-04 , ఇతర సమస్యలు 44,. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి

**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 11 / అక్షరం న్యూస్**
జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు సోమవారము స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గొప్ప విద్యావేత్త, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా మహనీయునికి ఘన నివాళులు అర్పించిన జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,పాక్స్ చైర్మన్ మచ్చేందర్ ,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్ ,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, నాయకులు చిన్నారెడ్డి, సయీద్,అజీముద్దీన్,
దీపక్, లక్ష్మీకాంత్,వెంకట్ సాగర్, లవన్ సందీప్, తదితరులు.




## మహిళలు మానసిక దృఢత్వాన్ని ఏర్పరుచుకోవాలి

**వంగర ఉన్నత శ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ రుబిన**



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 11(అక్షరం న్యూస్):**
మహిళలు మానసిక దృఢత్వాన్ని ఏర్పరచుకోవాలని వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ రుబిన అన్నారు. మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయంలో సోమవారం మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా మహిళల ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని డాక్టర్ రుబీనా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రపంచంతో పోటీపడాలని అన్నారు. మహిళలు వ్యక్తిగత సమస్యలను రాకుండా ఉండేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఇంజనీరింగ్ సుమతి రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ రాజశ్రీ, డాక్టర్ రెహమాన్, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మూల రామ్, బ్యూటిషన్ ట్రైలర్ అనూష, డాక్టర్ ఎదులాపురం తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## కుల గణన ఒక నాటకం : బీవీఆర్.

**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 11 /అక్షరం న్యూస్**



తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కుల గణన ఒక నాటకం అని మండల బిఆర్ఎస్. నాయకులు బి. వెంకట్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పథ కాలలో కోతలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు అని కుల గణన కు 70 ప్రశ్నలు అడుగుతున్నారు అని అన్నారు. వెంటనే రైతు భందు నిధులు విడుదల చేసి సంపూర్ణ ఋణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు జహీరాబాద్ ఎమ్మెల్యే మానిక్ రావు గతంలో మంజూరు చేయించిన ఝరసంగం పెద్ద చెల్మెడ కోహిర్ ఎక్స్ రోడ్డు జీర్ల పల్లి బిటి రోడ్డు ను టెండర్ అయినాక ఈ ప్రభుత్వం రద్దు చేసిందని దానిని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## బ్రిలియంట్ లో ఘనంగా బాలల దినోత్సవం ఉత్సవాలు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 11/ అక్షరం న్యూస్ :**
స్థానిక సారపాక బ్రిలియంట్ హై స్కూల్ నందు బాలల దినోత్సవం ను పురస్కరించుకొని బ్రిలియంట్ స్కూల్ 20 సంవత్సరాలు అయిన సందర్భం గా ద్విదశాబ్ది ఉత్సవాల ను అంగరంగ వైభవంగా నాలుగు రోజులు పాటునిర్వహించ బోయే ఆటలపోటీ లను సాంస్కృతిక కార్యక్రమాలను సారపాక గ్రామ పంచాయితీ ఈ.ఓ గౌరవనీయులు మహేష్ రిబ్బన్ కట్ తో ప్రారంభోత్సవం చేసి తాను కూడా షటిల్ ఆడుతూ విద్యార్థులను ఉత్సాహ%శీ% తో ఉర్రూతలూగించారు. ఈ సందర్భం గా ఉపాధ్యాయులు విద్యార్థులుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎంతో కోలాహలంగా బాపూజీ, నేతాజీ,రవీంద్రనాథ్ ఠాగూర్ , టిముల విద్యార్థుల మధ్య నువ్వా నేనా అన్నట్లు హొరా హొరీ గా పోటీలు ప్రారంభించారు. చెస్, కారమ్స్ ఖో ఖో, కబడ్డి, టెన్ని కాయిట్,షటిల్ వంటి పోటీలు, చదువుతో పాటు విద్యార్థు ల్లోమానసిక సామర్థ్యాలను పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడతాయి అని ఈ ఓ మహేష్ తెలియసేసారు. ఈ కార్య క్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్: బి ఎన్ ఆర్, ఈఓ మహేశ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మరమ్మతుల దృష్ట్యా విద్యుత్తు సరఫరాకు అంతరాయం...

సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 11 / అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సబ్ స్టేషన్ లో132/33 %ఖ%ల మరమ్మతుల దృష్ట్యా రేపు అనగా తేది :12-11-2024 మంగళవారం రోజున ఉదయం 3 గంటల నుండి 10:30 వరకు జహీరాబాద్ మండలం మొత్తము, (పట్టణ ప్రాంతం మినహాయింపు), ఝరాసంగం మండలం మొత్తం, న్యాల్కల్ మండలం మొత్తం, రాయికోడ్ మండలం మొత్తం విద్యుత్తు సరఫరా నిలిపివేయబడునని జహీరాబాద్ డివిజనల్ ఇంజనీర్, ఏ. లక్ష్మీనారాయణ సోమవారం సాయంత్రం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం దృష్ట్యా విద్యుత్ వినియోగదారులు ఇందుకు సహకరించాలని ఆయన కోరారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

### మానవత్వం చాటుకున్న సమాచారం గ్రూప్ సభ్యులు
### ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబం



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 11 /అక్షరం న్యూస్ :**
తురుబాక గ్రామానికి చెందిన వాంకుడోత్ వంశీ (19) , స్ప్లీన్ డామేజ్ అవ్వడంతో ఇంటర్నల్ బ్లీడింగ్ జరిగింది. వంశీకి చిన్నప్పుడే తండ్రి చనిపోయాడు. తల్లి కూలీ పని చేసుకుంటుంది. రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబం కావడంతో దాతల సహకారం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న సమాచారం గ్రూప్ అడ్మిన్ , సమాచారం గ్రూపు వేదికగా సభ్యులను సాయం చేయాలని కోరడంతో, 11050/- వేల రూపాయలు సమాచారం గ్రూప్ ద్వారా దాతలు అందజేశారు. సోమవారం వంశీ కుటుంబ సభ్యులకు ఈ నగదు ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వంశీ కుటుంబీకులు, సమాచారం గ్రూప్ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ విజ్జిగిరీ రాజా కిరణ్, మీసాల గోపి, రవులపల్లి శ్రీనివాసరావు, ఉసా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగులపై దాడికి ఖండన



**భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం/ నవంబర్ 11 /అక్షరం న్యూస్ :**
నేడు వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిమిత్తమై ప్రజాభిప్రాయల సేకరణకు వెళ్లిన ఆ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మరియు కొడంగల్ డెవలప్మెంట్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తదితర ఉద్యోగుల పై అమానుషమైన దాడిని తెలంగాణ ఉద్యోగుల పక్షాన నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక తాసిల్దార్ ఆఫీస్ భద్రాచలం నందు ఉద్యోగస్తులు నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ మరియు టిఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ గగ్గురి బాలకృష్ణ మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన సాక్షాత్తు జిల్లా కలెక్టర్ మరియు ఇతర ఉద్యోగస్తులపై ఆ మానవ దుండగులు తీవ్రంగా దాడి చేసి గాయపరిచిన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ప్రజా పాలనలో భాగమైన ఉద్యోగస్తులును కంటికి రెప్పలాగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని, ఇట్టి దుశ్చర్యలుకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి చర్యలు భవిష్యత్తులో ప్రణరావృతమైతే పెద్ద ఎత్తున ప్రతిగటిస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు నరసింహారావు బిక్కులాల్, గోపాలకృష్ణ చిరంజీవి, టిఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉషా, ఈటీఎఫ్ రాజా, కనకరాజు తదితరు ఉద్యోగులు పాల్గొన్నారు.

# నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మెన్ గా కోట వేణుగౌడ్ నియామకం

**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 11/ అక్షరం న్యూస్ :**
నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కోట వేణుగౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వేణు గౌడ్ మాట్లాడుతూ.. నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మెన్ గా మార్కెట్ అభివృద్ధికి చొరవతో పని చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు అందరినీ సమన్వయం చేసుకొని పని చేస్తామని వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ గా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని వివరించారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని వివరించారు.



# కులగణన సర్వేపై మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్ పరమేశ్వర్ పాటిల్ ఫైర్

**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 11 /అక్షరం న్యూస్ : -**
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల ఝరాసంగం గ్రామ మరియు మేధాపల్లి సర్పంచులు ఒక ప్రకటనలో మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సర్వే ద్వారా కుల, జనగణన చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నప్పటికి సర్వే ప్రశ్నావళి మాత్రం కులగణనకు విరుద్ధంగా ఉందన్నారు. కులగణన సర్వేకు ప్రజల ఆస్తులు, భూములు, ఏ పార్టీ? అన్న వివరాల సేకరణ. వాహనాల సంఖ్య ఏ వాహనం లాంటివి ఎందుకు అని ఎందుకని నిలదీశారు. బ్రతుకు దెరువు కోసం కుడా వాహనం లు ఉంటాయని అంత మాత్రాన ఆస్తులు ఉన్నోడిగా పరిగనిస్తే రావాల్సిన సంక్షేమ ఫలా లో అలాంటి వారికీ అన్యాయం జరుగుతుంది అని. వాస్తవంగా ఈ సర్వే దేనికోసమో ప్రభుత్వం స్పష్టం చేయాలని సర్వే చేస్తున్న అధికారులకే సరి అయినా ఖ్లారిటీ లేదని . కుల గణన పేరుతో సంక్షేమ పథకాలో కోతలు విందించే విధానముగా కనపడుతున్నట్లు గా. కుల గణన కీ ఆస్తులు అప్పులు ఏ రాజ్యకీయ పార్టీ మీరు అని తెలుసుకోడం దేనికోప్రభుత్వం క్లారిటీఇవ్వలేదని. కుల గణన పేరుతో హామీ లా అమలు డైవరషన్ చేస్తున్నట్లు అనిపిస్తుంది అని.ఝరాసంగం తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్ మేదపల్లి తాజా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ డిమాండ్ చేశారు.





# అభివృద్ధి అంటే కుల్చుడామా..!

### -అభివృద్ధి పేరిట చిరు వ్యాపారుల పోట్ట కోడుతున్నారు
### - చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం, నష్ట పరిహారం చెల్లించాలి
### - చిరు వ్యాపారులకు అండగా బి.ఆర్.ఎస్ పార్టీ
### - మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ, రామగుండం బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ కోరుకంటి చందర్



**జ్యోతి నగర్ నవంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రగతి సాధించడం అభివృద్ధి... ప్రజలను వెదింవడం కాదు... నిర్మించడం అభివృద్ధి... కుల్చడం కాదని... పాలకులు అభివృద్ధి పెరిట చిరు వ్యాపారుల పోట్ట కోడుతున్నరని, చిరు వ్యాపారులకు న్యాయం జరిగేంతా వరకు పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ, రామగుండం బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తలో చిరు వ్యాపారులు ప్రత్యామ్నాయం నష్టం పరిహారం చేల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండం కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పేరిట ఇటీవల అధికారులు ఇష్టానుసారంగా కూల్చివేతలు చేపట్టారని, దీంతో వ్యాపారస్తులు రోడ్డున పడ్డారని ఆరోపించారు. వ్యాపారస్తులకు ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చెప్పకుండా కూల్చి వేయడంతో దిక్కుతోచని స్థితిలో వ్యాపారస్తులు ఉన్నారని అన్నారు. వెంటనే చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల కేసీఆర్ గారి పాలనలో రామగుండం కార్పోరేషన్ కు అధిక మెత్తంలో నిధులను కెటాయించి అభివృద్ధి పథంలో నడిపించారు. కె.టీ.ఆర్ గారు రామగుండం కార్పోరేషన్ కు 100 కోట్లు %ఖఖీణజు% ద్వారా నిధులు మాంజూరు చేసి ఈ ప్రాంత అభివృద్ధి కి కృషి చేశామని గుర్తు చేశారు. ఎన్టీపీసీ, మేడిపల్లి సెంటర్లో చిరువ్యాపారులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా వారి దుఖణాలు కుల్చి వారి జీవితాలను రోడ్డు మీదపడేశారు. గోదావరిఖని పట్టణంలో ఓల్డ్ అశోక్ టాకిస్, గాంధీ నగర్ హనుమాన్ నగర్ లో చిరువ్యాపారుల దుకణాలను కుల్చారు. గతంలో బడికెల రాజలింగం గారు చైర్మన్ గా ఉన్న సమయంలో చిరువ్యాపారులకు గాంధీ నగర్ ఏరియాలో నూతన దుకణాలను ఎర్పాటు చేశారని గుర్తు చేశారు. గోదావరిఖని లో చిరువ్యాపారులకు
ఎలాంటి ప్రత్యామ్నాయ చూపకుండా దుకణాలను కుల్చడం దారుణం అన్నారు. ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకోమన్నారు. అధికార పక్షం ప్రతిపక్షాల పై కేసులు పేడుతూ నోరునోక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. అహంకారపు పాలనను సాగిస్తున్న అధికార పార్టీ కి ప్రజలు బొందపెట్టేందుకు సిద్దం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వందలాది కేసులు పెట్టినా బెదరకుండా కోట్లాడినామని చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపి వారికి నష్ట పరిహారం చెల్లించానాకే దుకణాలు కుల్చాలని డిమాండ్ చేశారు. చిర వ్యాపారులకు అండగా బి.ఆర్.ఎస్ పార్టీ నిలుస్తుందన్నారు. నిరసన దీక్షకు న్యూ ఇండియా పార్టీ నాయకులు జె.వి.రాజు, వెముల అశోక్ లు సంఘీబావం తెలిపారు. ఈ నిరసన దీక్ష లో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు మాజీ జడ్పీటీసీ అమల నారాయణ కార్పోరేటర్లు పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్ బాదే అంజలి కల్వచర్ల కృష్ణ వేణీ కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ అయుత శివ కుమార్ జనగామ కవిత సరోజినీ
మజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మాజీ సర్పంచ్ లు ధరని రాజేష్ బండారి ప్రవీన్ పల్లె శ్రీనివాస్ ఆర్శనపల్లి శ్రీనివాస్ మేకల పోశం కొలిపాక మధుకర్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, జె.వి.రాజు, తాళ్ల రాజయ్య,నారాయణదాసు మారుతి ?అచ్చే వేణు,నూతి తిరుపతి చెలకలపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, బోడ్డుపల్లి శ్రీనివాస్, బోడ్డు రవీందర్ బోబ్బలి సతీష్, జక్కుల తిరుపతి, మేడి సదయ్య,సింహచలం రత్నాకర్,ముల్కల కోంరయ్య సట్టు శ్రీనివాస్
శేషగిరి, ముద్దసాని సంధ్యా రెడ్డి దొమ్మెటీ వాసు పిల్లి రమేష్ బుర్ర శంకర్ యాసర్ల తిమ్మెతి సారయ్య నాయక్ అల్లం అయులయ్య బచ్చాల రాములు గుంపుల లక్ష్మి
కిరన్ జీ ఆవునూరి కొడి రామకృష్ణ వెంకటేష్ కర్రీ ఓదేలు కుమార్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు హిమాయత్ సాగర్ నీళ్లు అందేలా చూస్తాం

### -మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్
### -బీజేఎంసీలో మంచినీటి సమస్యల పరిష్కారానికి చొరవ
### - ఇచ్చిన మాట ప్రకారం నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 11/ అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంచినీరు ప్రజలందరికీ చేరేలా చూస్తానని కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. సాధ్యమైనంత త్వరగా మంచినీటి కష్టాలు తీర్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు. ఈ మేరకు సోమవారం మేయర్ మాట్లాడుతూ ప్రజల మంచినీటి ఇబ్బందులను తీర్చేందుకు నూతనంగా ఫిల్టర్ గ్రేడ్స్ నిర్మిస్తున్నామన్నారు. రూ.2 కోట్లతో ఫిల్టర్ గ్రేడ్స్ , రూ.4.5 కోట్ల పైప్ లైన్ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏళ్ల తరబడి మంచినీటి కోసం ఎదురు చూస్తున్న హిమాయత్ సాగర్ నీటిని ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. మేయర్ గా ఎన్నికైన తర్వాత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హిమాయత్ సాగర్ నీటిని అందిస్తామన్నారు. 45 రోజులో హిమాయత్ సాగర్ ఫిల్టర్ గ్రేడ్స్ కార్యక్రమం పూర్తవుతుందన్నారు. రూ.6.50 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజల నీటి కష్టాలను తొలగిస్తామని తెలిపారు. మేయర్ గా ఎన్నికైనప్పటి నుంచి హిమాయత్ సాగర్ నీటిని అందించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న హిమాయత్‌సాగర్ నీటిని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఎంపీ, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డిల సహకారంతో ఈ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఫిల్టర్ బ్రిడ్జీ నిర్మించిన తరువాత ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తో పాటు ప్రభుత్వ మంత్రులతో కలిసి ప్రారంభిస్తామని తెలిపారు.

# ఏంఅర్ ఎచ్ ఎస్ పాఠశాలలో ఘనంగా జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 11 / అక్షరం న్యూస్**
ఆత్మీయ పలకరింపులతో ఆహ్లాదంగా మారిన ఏం అర్ ఎచ్ ఎస్ పాఠశాలఆత్మీయ పలకరింపులు, అన్యోన్యత భావంతో నాటి మాటల స్మృతులను నేడు గుర్తు చేసుకోవడంతో పాటు 35 సంవత్సరాల తర్వాత నాటి మిత్రులతో కలిసి 10వ తరగతి (1988-1989) పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నేత్రపర్వంగా కొనసాగింది.ఏం అర్ ఎచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో గత 35 సంవత్సరాల క్రితం పూర్తి చేసుకున్న పదవ తరగతి విద్యార్థులు నేడు మళ్లీ కలిసి నాటి మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని శ్రీనివాస్ సులక్షిణి ,పింకీ, అర్పణ,మధులత,బాబర్,భారత్ కుమార్,రషీద్,జాన్ వెస్లి,ఆశీర్వాదం నివేదిత నైమతుల్ల జమీర్. ఫజ్లు శైలజ, ఖరీం ,,గార్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి ఘనంగా సన్మానించుకుని ఒకరికి ఒకరు బహుమతులు అందజేసూకున్నారు.ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ పాఠశాల యొక్క నినాదం మానవ సేవయే మాధవ సేవ అనే స్ఫూర్తి తో ముందుకు వెళుతున్నట్లు గుర్తు చేసుకున్నారు . ఇట్టి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## 108లో ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం

**సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 11 / అక్షరం న్యూస్: -:**
పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను 108 అంబులెన్స్??లో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవించిన సంఘటన సంగారెడ్డి జిల్లా చోటుచేసుకుంది. ఈ ఏంటి అరుణ్ కుమార్ వివరాల ప్రకారం... రాయికోడ్ మండలం శంశోద్దీన్ పూర్ గ్రామానికి చెందిన గద్ద సోని కి సోమవారం సాయంత్రం పురిటి నొప్పులు వస్తుండడంతో 108కు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన 108 వాహనంతో గ్రామానికి చేరుకున్న సిబ్బంది. పురిటి నొప్పులతో బాధపడుతున్న సోనీ ని 108 వాహనంలో తీసుకొని రాయికోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువస్తుండగా మార్గమధ్యలో రాయికోడ్ చౌరస్తా సమీపంలో ఆమె ప్రసవించింది. అనంతరం తల్లి బిడ్డలను రాయికోడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సిబ్బందిని మండల వైద్యాధికారి అభినందించారు. ఈఎంటి అరుణ్ కుమార్, ఈఆర్సిపి వినయ్ కుమార్, యాదుల్,లకు మహిళ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# నవోదయలో 9 వ ,11వ తరగతి లో పరిమిత ఖాళీలకు గడువు తేదీ నవంబర్ 19 వరకు పొడగింపు

**చొప్పదండి /కరీంనగర్, నవంబర్ 11( అక్షరం న్యూస్ )**
జవహర్ నవోదయ విద్యాలయము కరీంనగర్ జిల్లాలో 9 వ , 11 వ తరగతిలో పరిమిత సీట్ల ఖాళీల కొరకు ప్రవేశ పరీక్ష కొరకు చివరి తేదీ గడువును నవంబర్ 19 వ తేదీ వరకు పొడగించారని చొప్పదండి లోని జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ పీ. మంగతాయారు తెలిపారు.



దరఖాస్తు చేసుకోవటానికి వెబ్ సైట్ ల వివరాలు :
9 వ తరగతి కొరకు : https:://cbseitms.nic.in /2024
11 వ తరగతి కొరకు : https:://cbseitmsink.in/2024/nvsXI/nvs.xl.11ఈ విషయం గమనించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 2025-2026 విద్యా సంవత్సరానికి 9వ 11 వ తరగతి 11వ తరగతి లో ప్రవేశం కొరకు ప్రస్తుతం 8 వ, 10 వ తరగతి విద్యార్థులు ఈయొక్క అవకాశం ని సర్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

# జీవనోపాధి పెంపొందించుకోవడానికే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం/ నవంబర్ 11 /అక్షరం న్యూస్ :**
గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కొరకు దరఖాస్తులు స్వీకరించబడవని ఐటిడి ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు ,మరియు కిరాణా షాపులు, ఏఎన్ఎం పోస్టుల కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. అశ్వరావుపేట మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అశోక్ కుమార్ ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలో పేరు మార్పు కొరకు, చర్ల మండలం మామిడిగూడెం గ్రామానికి చెందిన చంద్రయ్య మరియు గ్రామస్తులు గిరి వికాసం కింద బోరు కరెంటు మోటార్ కొరకు, గుండాల మండలం లింగ భూపాలం గ్రామానికి చెందిన 12 మంది గిరిజనులు పోడు భూములలో కరెంట్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, పినపాక మండలం కిష్టాపురానికి చెందిన 45 మంది గిరిజనులు తమ పంట పొలాలలో త్రీఫేస్ కరెంట్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, లక్ష్మీదేవి పల్లి మండలం లచ్చు తండాకు చెందిన పద్మ బిఎస్సి నర్సింగ్ కోర్సులో అడ్మిషన్ ఇప్పించుట కొరకు, ములకలపల్లి మండలం తిమ్మంపేటకు చెందిన సతీష్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు నీరు అందించుట కొరకు, టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన సిరి పిడుగుపాటుకు ఎద్దు చనిపోయినందున నష్టపరిహారం ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తులు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్ లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ డిసి రవీంద్రనాథ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ భాస్కరన్, ఏవో సున్నం రాంబాబు, ఏపీఓ పవర్ ఏఈ మునీర్ పాషా, డిటిఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, డిఎస్ఓ ప్రభాకర్ రావు, పివిటిజి అధికారి మనిధర్, గురుకులం ఏఓ నరేందర్, హెచ్ఈఓ లింగ నాయక్, మేనేజర్ ఆదినారాయణ, జిసిసి మమత, స్వాతి, చక్రి, కళ్యాణ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుని బోధనలు అనుసరణీయం

**ప్రతి ఒక్కరు బుద్ధుని మార్గంలో నడవాలి -మానవత్వంతో, సమానత్వంతో, విలువలతో కూడిన జీవితం గడపాలి**

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



**జ్యోతి నగర్ నవంబర్ 11: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** నేటి మానవాళికి జీవన విధానానికి బౌద్ధ దమ్మం దిక్సూచి అని, బుద్ధుని బోధనలు విలువలతో, సమానత్వంతో, మానవత్వంతో కూడిన బోధనలని, ప్రతి ఒక్కరు బుద్ధుని మార్గంలో నడవాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ పేర్కొన్నారు. 68 వ దమ్మ చక్ర పరివర్తన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతకానీ మహర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 100 ఫీట్ రోడ్లో గల డాక్టర్ అంబేద్కర్ భవనంలో నిర్వహించిన ప్రధమ వర్ష వాష్ ముగింపు కార్యక్రమంలో బౌద్ధ మహా సభ కమిటీ సభ్యులు, అంబేద్కర్ సెంటర్ కమిటీ సభ్యులు, భీమ్ సేన కమిటీ సభ్యులు, సమతా సైనిక దళ్ సభ్యులతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బౌద్ధ భిక్షువు సిద్దిరక్కిత ఉపాసకులతో బుద్ధవందనం చేపించి పంచశీల జెండా ఆవిష్కరింపచేసి బుద్ధుని ప్రవచనాలు వినిపించారు. అనంతరం దుర్గం నగేష్ మాట్లాడుతూ దేశం ఎదుర్కొంటున్న అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సమస్యల పరిష్కారానికి బుద్ధుని మార్గం అనుసరణీయమని, బౌద్ధం నేడు ప్రపంచంలో నాలుగో పెద్ద మతంగా ఉందని, ప్రపంచ జనాభాలో ఏడు శాతం మంది బౌద్ధ ధర్మాన్ని ఆచరిస్తున్నారని తెలిపారు. బుద్ధుని బోధనలో పంచశీల ముఖ్యమైందని, ప్రాణ హాని చేయరాదని, దొంగతనం ఉండరాదని, అబద్ధ మాడరాదని, వ్యభిచారంను నివారించాలని, మత్తు పానీయాలను నిరోధించాలని 2,600 ఏళ్ల క్రితమే బుద్ధుడు చెప్పాడని వివరించారు. దుఖా:నికి కారణం కోరికలని, వాటిని అధిగమించడానికి అష్టాంగ మార్గాన్ని ఆచరించాలని గౌతమ బుద్ధుడు ప్రబోధించాడని అన్నారు. నేడు ప్రపంచంలో దాదాపు 30 దేశాలలో బౌద్ధం అమలులో వుందన్నారు. పుట్టుకతో సంబంధం లేకుండా ప్రతి మనిషి బుద్ధుడులా జీవించవచ్చని అన్నారు. భారతదేశానికి బుద్ధిజమే శరణ్యమని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 5 లక్షల మందితో నాగపూర్ లో బౌద్ధ దమ్మాన్ని స్వీకరించాలని గుర్తుచేశారు.. డాక్టర్ అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేసే అంబేద్కరిస్టులు, బుద్ధిస్టులు, ప్రస్తుతం జరుగుతున్న జనగణన సర్వేలో మతం కాలంలో బౌద్ధం గా నమోదు చేసుకుని బౌద్ధుల ఐక్యత చాటు చెప్పాలని కోరారు.తెలంగాణలోని బుద్ధిష్టులు ఉన్న మహర్లు కొన్నిచోట్ల మహర్లుగా, మాలలుగా, ఇంకర్లుగా, నేతకానీలు, మాలశాలిలుగా పిలవబడుతూ ప్రభుత్వ రికార్డుల్లో తక్కువ జనాభాగా చూప బడుతున్నారని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జన కుల గణన సర్వేలో కులం కాలంలో నేతకానీ/ మహర్ గా నమోదు చేస్తూ మతం కాలంలో బౌద్ధం అని నమోదు చేయించుకోవాలన్నారు. 20 లక్షల పైన ఉన్న నేతకాని మహర్ సమాజం తమ జనాభా తమాషా ప్రకారం రాజ్యాంగం ద్వారా రావాల్సిన రిజర్వేషన్ ప్రతిఫలాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దుర్గం స్వామి, సిద్ధార్థ రామ్మూర్తి , బౌద్ధ మహా సభ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మహుల్కర్, ఉపాధ్యక్షులు జాడి రాము,ప్రభాకర్ గడపల్లె, రత్నం బాబురావు, జాడి రాము, అద్వకేట్ అకుధారి రాంబాబు తోటపల్లి భూమన్న,దుర్గం లక్షన్ యుగంధర్ సాయి, దుర్గం శంతయ్య, అంబేద్కర్ సెంటర్ కమిటీ సభ్యులు అశోక్ మోవల్కట్,పుల్లయ్య కాంబ్లె,,విజయ్ ఉప్రే, భీమ్ సేన సభ్యులు నేతకాని మహర్ సంఘం సభ్యులు దుర్గం ఎల్లయ్య, జాడి రాజేశం,సోదరి తిరుపతి, , సమతా సైనిక్ సభ్యులు జాడి దిలీప్ కుమార్ ,దుర్గం విశ్వనాథ్,దుర్గం లింగయ్య, వెంకటస్వామి, బౌద్ధప్రచార బజన మండలి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన కోమాళ్ళ గ్రామస్తులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్) నవంబర్ 11: మండలంలోని కోమాల్ల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో పూర్తిస్థాయి వైద్యులు. లేరని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ కు గ్రామస్తులు విన్నపించగా వెంటనేస్పంది%శీ%చి డాక్టర్ ఇంజమలను సోమవారం విధులు చేర్పించడం పై గ్రామస్తులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు నూతనంగా విధులు చేరిన వైద్యాధికారిని గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిసి కాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఇంచార్జీ వైద్యులు ఉండేవారని దీంతో వారు ఆసుపత్రికి సరిగా రాకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్య మైన వైద్యం అందక ఇబ్బందులు. పడేవారని అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తాటికొండ వెంకటేష్ యాదవ్, మేకల ఆజయ్ తాల్లపల్లి కోమలత, గ్రామస్తులు తది తరులు

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

**-కేసు నమోదు ఎస్సై బి నరేష్**



**నాగర్ కర్నూల్ జిల్లా / తెలకపల్లి నవంబర్ 11(అక్షరం న్యూస్ )**


రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఆలేరు గ్రామానికి చెందిన బీరగాళ్ల రాము ,పుష్పలత భార్యాభర్తలు ఇద్దరు ఈనెల 10న తన ద్విచక్ర వాహనంపై నాగర్ కర్నూలు జిల్లా కేంద్రానికి సొంత పనిపై వెళ్లి సాయంత్రం తిరిగి వస్తుండగా మండల పరిధిలోని కమ్మరెడ్డి పల్లి గ్రామ గేటు దగ్గర ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో రాము ,పుష్పలతలకు తీవ్ర గాయాలు అయ్యి పుష్పలత అక్కడి కక్కడే మృతి చెందినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు. తీవ్రంగా గాయపడిన రాము చికిత్స పొందుతున్నాడని మృతురాలు మరిది బీరగాళ్ల మల్లయ్య సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జర్నలిస్టులపై కేసు నమోదు విషయంలో

## విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి...!

**-రాజన్న సిరిసిల్ల ఎస్ పి కి ఫిర్యాదు చేసిన ఎన్ యుజెఐ, టీఎస్ జెయు నేతలు.**





Telangana State Journalists Union (TSJU)

**రాజన్న సిరిసిల్ల వేములవాడ, నవంబర్ 11 అక్షరం న్యూస్):**

యూసుఫ్ అనే వ్యక్తి తనపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారంటూ చేసిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ చేయకుండానే వేములవాడ టౌన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ చేసిన కేసు నమోదుపై సంపూర్ణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎన్ యుజెఐ జాతీయ ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్ జెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ నాయకత్వంలో సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం సమర్పించారు. యూసుఫ్ ఫిర్యాదుతో టీఎస్ జెయు నాయకులు కొల్లూరి శ్రీనివాస్, బాలకృష్ణ, గున్నాల నరేష్, ఖమ్మం రమాకాంత్, కోలగాని చందు, దూస రాజేందర్ లపై కేసు నమోదు చేశారని వారు వివరించారు. అక్రమంగా నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. యూసుఫ్ కక్షపూరితంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వివరించారు. ఈ మేరకు జిల్లా ఎస్ పి సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎస్ జెయు నాయకులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నిధులు రాలేదు, అభివృద్ధి జరగలేదు

**హామీలు చేశారు, అమలును విస్మరించారు... సిపిఐ పురపాలక సంఘ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి.**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 11.**

గత పాలకుల అసమర్ధత వల్ల పురపాలక పరిధిలో అభివృద్ధి పనులు పడకేసేయని సిపిఐ పార్టీ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి విమర్శించారు. సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పురపాలక సంఘ పరిధిలోని 19వ వార్డులో వినూత్న రీతిలో మోకాళ్లపై తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పురపాలక సంఘ పరిధిలోని వివిధ ప్రాంతాలలో అభివృద్ధికి హామీలు ఇచ్చి, వాటిని విస్మరిచడం వల్ల అభివృద్ధి కుంటూ పడిందని విమర్శించారు. నూతన కలెక్టరేట్ కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా గత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మానుకోట పురపాలక సంఘ పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి రూ.. 50 కోట్లు నిధులు ఇస్తామని గొప్పలు చెప్పి, నిధులు మాత్రం విడుదల చేయలేదని తద్వారా అభివృద్ధి జరగక వివిధ కాలనీలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడవలసిన దుస్థితి నెలకొందని అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని 36 వార్డులు అభివృద్ధి చెందుతాయని ప్రజల సమస్యలు పోతాయని ఇంతగానో ఎదురు చూసిన ప్రజల ఆశలను అడియాశలు చేసిన కెసిఆర్ కు తగిన గుణపాఠం గత ఎన్నికల్లో ప్రజలే చెప్పింద్రు అన్నారు.తుపాకి రాముడు లెక్క తెలంగాణలో ఏ జిల్లాకు పోయినా 10 కోట్లు 20 కోట్లు 30 కోట్లు 40 కోట్లు 50 కోట్లు అంటూ మాటల గారడి చేసిన కేసిఆర్ మానుకోటల ప్రజల శాపం తాకింది నీకు అన్నారు మానుకోట 36 వార్డుల్లో అంతర్గత రోడ్లు సిసి డ్రైనేజీలు వస్తాయని ప్రజల ఇక్కట్లు పోతాయని మానుకోట జనం ఎదురు చూసినా కూడా రూ.. 50 కోట్ల నిధులు రాలేదు వార్డుకు 50 లక్షల నిధులు రాలేదు అని అన్నారు. ఏ వార్డుకు వెళ్లిన ధ్వంసమైన రోడ్లు, ధ్వంసమైన కాలువలే దర్శనమిస్తున్నాయని అన్నారు. టెండర్లు చేసి డబ్బులు ఇవ్వక పనులు జరగలేదు అని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ లు మానుకోట అభివృద్ధిని వినికి తీసుకపోయారన్నారు. కానీ ప్రజలు పన్నుల రూపంలో కట్టిన జనరల్ ఫండ్ కేసీఆర్ కేటీఆర్ లు వస్తున్నాయని ఖర్చు పెట్టిండని విమర్శించారు. కనీసం ఆ డబ్బులైనా తిరిగి ఇచ్చారా అని ప్రశ్నించారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధిక నిధులు మానుకోట వార్డులకు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. ఈ ధర్నాలో పార్టీ నాయకులు పెరుగు కుమార్ దేశపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న నర్రా శ్రావణ్ మాలోతు రవీందర్ కే దాసు రమేష్ చిదిరాల జ్ఞానేశ్వర్ మంద శంకర్ గారా రవిచంద్రబోస్ నక్క నాగార్జున చిలువేరు వికాస్ మైస శ్రీనివాస్ రమేష్ మురళి,, నిదిగొండ సత్యం ముదుసు రాణి కీసర ప్రవీణ్ రెడ్డి, శోభ పల్లవి ఉమా వెంకటమ్మ దిలీప్ సరిత, మంగ ఉమ పెట్టిన వెంకటమ్మ పెట్టిన సంధ్య ఉస్మాన్ అమర్, తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం వైపు తెలంగాణ అడుగులు


**కుటుంబ వివరాలతో సర్వేకు సహకరించాలి -మార్కెట్ కమిటీ చేర్మెన్ తలారి రాణి నర్సయ్య**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -11(అక్షరం న్యూస్ )**



సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుటుంబ సర్వే పై కుల గణన అందరికీ సమన్యాయం,సమాన వనరుల పంపిణీ కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అంకితభావంతో ముందుకు వెళ్తుంది అని, ప్రజలు తమ కుటుంబ వివరాలతో సర్వేకు సహకరించాలని పోతుగల్ మార్కెట్ కమిటీ చేర్మెన్ తలారి రాణి నర్సయ్య అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన ను ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే సమయంలో క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఇంటి యజమానులతో మాట్లాడారు.ప్ర భుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి న సమగ్ర కు టుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు ప్రజలు ఎలాంటి అపోహలకు లోనవకుండా ఎన్యూమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్ ఆర్ ఐ జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సర్వేలో మన కుటుంబ ఆర్థిక సామాజిక విద్య రాజకీయ పరిస్థితులు సర్వే అధికారులకు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని అందరికీ సమన్యాయం,సమాన వనరుల పంపిణీ కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అంకితభావంతో ముందుకు వెళుతుంది అని తెలియజేశారు.సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించేందుకు సర్వే దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేసు గాని చంద్రమౌళి, మామిండ్ల ఆంజనేయులు, హరిబాబు,ఎన్యూనేటర్లు, పంచాయతీ కార్యదర్శి. ప్రజలు పాల్గొన్నారు

## ఆనారోగ్యంతో సఫాయి కార్మికుడు మృతి



**జనగామజిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 11:**

మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన కొయ్యడ అబ్బయ్య అనే సఫాయి కార్మికుడు సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొండయ్య మృతదేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి రూ.2 వెయ్యిలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కొంరయ్య మాట్లాడుతూ మృతుడు గ్రామ పంచాయితి సఫాయిగా విధులు నిర్వర్తిస్తు అందరితో కలవిడిగా ఉంటు అందరి మన్ననలను పొందాడని ఆయన మృతి గ్రామానికి తీరలోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాసమల్ల యాదగిరి, సంకే సత్తయ్య, ఎల్ల బాలునర్సయ్య, ఎడ్ల యాకస్వామి, ఎడ్ల మల్లేష్, రాసమల్ల బాలయ్య, యనమల రాములు, రమేష్, అనిల్, సంకె నర్సింగరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -11 అక్షరం న్యూస్

అర్జీలు పరిష్కారం సత్వరమే చేయాలనీ జిల్లా లికలెక్టర్ కోయ శ్రీ హర్షలి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్ లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించాలని వీటిలో రెవిన్యూ (16), ఇతర దరఖాస్తు లు (19) మొత్తం (35) స్వీకరించామని అన్నారు. పెద్దపల్లి పట్టణం తెనుగువాడ ప్రాంతానికి చెందిన ఈర్ల రమ తనకు ఈర్ల సాగర్ కు వివాహం జరిగిందని , తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, కొడుకు కావాలని భర్త, అత్త నిత్యం వేదించేవారని, తనను కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారి కు రాస్తూ సఖీ కేంద్రం ద్వారా పరిష్కారించాలని కలెక్టర్ సూచించారు. మంథని మండలం సూర్య పల్లి గ్రామానికి చెందిన సురేష్ వారధి సొసైటీ ద్వారా ఉద్యోగ అవకాసం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారిది సొసైటీ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖని విఠల్ నగర్ కు చెందిన వీరారెడ్డి తనకు కంటి చూపు లేదని, సదరం క్యాంప్ నుంచి 100% కంటి చూపు లేనట్లు సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మంథని మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన సుంకరి హరీష్ రెడ్డి మంథని పరిధిలోని డి 83 కెనాల్ క్రింద గల ఎల్8 నుంచి వెళ్లే కాలువను పూర్తిగా కబ్జా చేయడం జరిగిందని, దీని వల్ల 500 మంది రైతులకు అన్యాయం జరుగుతుందని, దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈఈ నీటిపారుదల శాఖ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే వివరాలను పకడ్బందీగా సేకరించాలి

... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి

పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -11 అక్షరం న్యూస్

ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే ద్వారా జిల్లాలోని కుటుంబాల వివరాలను పకడ్బందీగా సేకరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు. పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, కాసులపల్లి, పాలితం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పక్కగా చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని, ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కావడానికి వీల్లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి రోజు 15 కుటుంబాల వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద వచ్చిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ల ద్వారా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి ఎం. శివ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు అహ్మద్ బాషా, లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలు ప్రక్షాళన చేసిన మహానేత

## మౌలానా అబ్దుల్ కలాం... జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్.11

విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసిన మహానేత మౌలానా అబ్దుల్ కలామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కొనియాడారు. భారతరత్న పురస్కార గ్రహీత, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన వ్యక్తి, పరిపాలన దక్షకుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని అన్నారు. 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపు కానీ ఏటా 11వ తేదీన జాతీయ విద్య దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మైనార్టీ వర్గాల్లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అగ్రస్థానంలో నిలుస్తారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించారన్నారు. ఆజాద్ మైనార్టీ అభ్యున్నతికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్...!

తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు.





రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 11 (అక్షరం న్యూస్):

కార్తీక సోమవారం సందర్భంగా వేములవాడ లో శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు ..స్వామి వారికి కోడే మొక్కులు చెల్లించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్..లిమంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కి ప్రతి తెలంగాణ పౌరుడు సహకరించమని ప్రభుత్వం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నా ఇది ఎవరి సమాచారాన్ని ఇబ్బంది పెట్టేందుకు కాదు.. బలహీన వర్గాలకు మాత్రమే పరిమితమైంది కాదు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక దిక్సూచి అవసరాల కోసం తీసుకుంటున్న సమాచారం..కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ లకు ఏం చేసిందని అంటున్నారు అసలు బీసీ ల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్ కు ఉందా..కేటీఆర్ బీసీ గురించి మాట్లాడే వరకు ఉండాలంటే మీ పార్టీ అధ్యక్ష పదవి ,కార్యనిర్వహక పదవి , ప్రతిపక్ష పదవి బీసీ లకు ,ఎస్సి లకు ఒక్కోటి ఇస్తే మీకు బీసీ ల గురించి మాట్లాడే అర్హత ఉంటుంది..గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన మీకు మాట్లాడే అర్హత ఎక్కడిది..మీ పార్టీలో బీసీ లకు ఎక్కడ న్యాయం ఉంది..రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న ఈ కుల సర్వే దేశ వ్యాప్తంగా జరగాలని డిమాండ్ వస్తుంది..కుల సర్వే ఇష్టం లేని బీజేపీ ,తెలంగాణలో బీసీ లకు అన్యాయం చేయాలని చూస్తున్న బిఆరెస్ కలిసి సర్వే పై అక్కడక్కడ అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారు..జీవో నెంబర్ 18 ద్వారా యావత్ తెలంగాణలో సమాచారం సేకరించి అసమానతలు తొలగించి అన్ని రకాలుగా న్యాయం చేయాలనే ఆలోచనతో ముందుకు పోతున్నాం..ప్రజలు సహకరించాలి బ్యాంకు లో డిటైల్స్ అడగడం లేదు..ఆప్షనల్ గా ఆధార్ అడుగుతున్నారు..ప్రజల స్థితిగతులు తెలవడానికిప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది.. ఎలాంటి అనుమానాలు అవసరం లేదు..సమాచార సేకరణ కు వస్తున్న ఎన్యుమరేటర్స్ కి సమాచారం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నా..రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రభావితం కావద్దని కోరుతున్నా..తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన మీ ఆకాంక్షలకు అనుగుణంగా వచ్చింది... భవిష్యత్ ప్రణాళికలతో ముందుకు పోతున్నాం..

# నవంబర్ 14న పెద్దపల్లి దిశ సమావేశం నిర్వహణ ...


## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్.రవీందర్

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -11 అక్షరం న్యూస్

నవంబర్ 14న మధ్యాహ్నం రెండు గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోనికి సమావేశ మందిరంలో పెద్దపల్లి జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చైర్మన్గా జిల్లా అభివృద్ధి సమన్వయ మానిటరింగ్ కమిటీ సమావేశం నవంబర్ 14న జరుగుతుందని , ఇందులో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పాల్గొంటారని , ఇట్టి సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయుచున్న పథకాల పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, దానికి సంబంధించిన సమాచారంతో సంబంధిత అధికారులు విధిగా ఈ సమావేశానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిజాయితీతో నిబద్ధతతో పార్టీ కోసం కష్టపడేవారికే స్థానిక ఎన్నికల్లో టికెట్లు

## బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



పెద్దపల్లి టౌన్ నవంబర్ 11 అక్షరం న్యూస్

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దపల్లి నియోజకవర్గం మున్సిపాలిటీ మరియు మండల ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్తలు నిజాయితీగా పార్టీ కోసం కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఏదో ఒక అసంతృప్తి ఏదో కోల్పోయాం అనే భావం నాయకుల్లో కార్యకర్తలలో ఉందని అన్నారు ఆనాడు ఉద్యమం నుంచి ఇప్పటి వరకు కూడా గులాబీ జెండా కేసీఆర్ మాటలకూ గౌరవం ఉన్నదని దేశ రాజకీయాల్లోనే ఒక ప్రభలమైన శక్తిగా బీఆర్ఎస్ పార్టీ దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని అరుదైన ఖ్యాతి బీఆర్ఎస్ సొంతం చేసుకుందని స్వలాభం కోసం వచ్చిన వారే పార్టీ విడిచి పోయారని వారికోసం బాధపడే అవసరం లేదన్నారు బీఆర్ఎస్ పార్టీలో లక్షల మంది కార్యకర్తలు ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం నుంచి పుట్టిన పార్టీ అని కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు నిజాయితీతో నిబద్ధతతో పార్టీ కోసం కష్టపడేవారికే స్థానిక ఎన్నికల్లో టికెట్లు ఉంటాయన్నారు రానున్న రోజులు బిఆర్ఎస్ పార్టీవే అని గుర్తు చేశారు 14 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమం లో తర్వాత రాష్ట్రాన్ని సాధించుకొని పది సంవత్సరాల పాటు అధికారంలోకి వచ్చికా 60 సంవత్సరాల పాటు ఈ తెలంగాణ ప్రాంతంలో రైతాంగం కావచ్చు అన్ని వర్గాల ప్రజలు కావచ్చు ఏ సమస్యల తోటైతే సతమతమైన వాటిపైననే దృష్టి సావించి వేచి చేయకుండా ప్రధానమైనటువంటి సమస్యల పైన దృష్టి సాదించినటువంటి గొప్ప నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు ఆనాడు మనకు సాగునీళ్ళు లేక తాగు నీళ్ళు లేక కరెంటు లేక మౌలిక వసతులు లేక అన్నీ ఉండి కూడా వెనుక బడినటువంటి ప్రాంతంగా ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని అతి తక్కువ సమయంలో దేశంలోనే ఉన్నత స్థానంలో నిలిపారని కాంగ్రెస్ పార్టీ అబద్దాలతో గద్దెనెక్కిందని ఈ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గుర్తు చేస్తూ ప్రజలకు వివరించాలన్నారు ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి భాష ప్రవర్తన పద్ధతి ప్రజలు గమనిస్తున్నారు అన్నారు తెలంగాణలో ప్రజా పరిపాలన నడుస్తలేదని దోపిడీ పరిపాలన నడుస్తోందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో ప్రజలు తరిమి కొట్టే పరిస్థితి ఏర్పడుతుందని కార్యకర్తలకు వివారించారు ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ మాజీ జెడ్పీటీసీ గంట రాములు మాజీ ఎంపీపీలు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# నఖిలీలను ఆగడాలను అరికట్టాలి



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 11.**
నకిలీ జర్నలిస్టుల ఆగడలను అరికట్టాలని జిల్లా జర్నలిస్టులు కోరారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారి రాంనాథ్ కేకన్ జిల్లా జర్నలిస్ట్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కొంతమంది కనీసం సంస్థ ఐడీ కార్డు,అక్రీడిటేషన్ లేకుండా వాహనాలపై ప్రెస్ స్టికర్లు అంటించుకొని,ప్రజలను,అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్న సంఘటనలు తమ దృష్టికి వచ్చిందని, సోషల్ మీడియా వేదికగా అనేక గ్రూప్ లు ఏర్పాటు చేసి అందులో కూడా వర్కింగ్ జర్నలిస్టులను భాగస్వామ్యం చేసి,ఇక్కడ జర్నలిస్టులే లేని ప్రచురితం కాని ఆన్లైన్ పత్రికలకు అధికారులపై తప్పుడు సమాచారం ఇస్తూ స్వప్రయోజనాల కోసం జిల్లా అధికారులను,మండల స్థాయి,గ్రామ స్థాయి వరకూ ఎవరినీ వదలకుండా ఆర్థికంగా, సామాజికంగా బ్లాక్ మెయిల్ చేస్తూ గ్రూప్ లలో తప్పుడు ప్రచారం చేస్తూ ఏదోఒక విధంగా లబ్ధి పొందుతూ

జర్నలిస్టు విలువలను దిగజార్చుతూ పబ్బం గడుపుతున్న కొంతమంది నఖిలీలపై వారి క్రిమినల్ నేపథ్యంపై పూర్తి వివరాలు సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో పాత్రికేయులు ఉదయ్, గోపి, రమేష్, మహేష్, కార్తీక్, తదితరులు ఉన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ. సిపిఎం మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు




**జ్యోతి నగర్ నవంబర్ 11 జిల్లా అక్షర న్యూస్**
సోమవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఎన్టిపిసి గేట్ నెంబర్ 2 నుంచి మేడిపల్లి సెంటర్ అన్నపూర్ణ కాలనీ మీదుగా ఎస్పై కార్నర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో సిపిఎం పెద్దపల్లి జిల్లా ఈ మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం రామాచారి కోశాధికారి ఎన్ బిక్షపతి గారలు మాట్లాడుతూ, ఎన్ టి పి సి పారిశ్రామిక ప్రాంతంలో మొదటిసారి 2024 నవంబర్ 23, 24 తేదీలలో జరుగుతున్న 3వ జిల్లా మహాసభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి విజయవంతం చేయాలని, దానికి స్థానిక ప్రజలు, కార్మికులు, శ్రేయోభిలాషులు అందరూ తమ వంతుగా ఆర్థిక హార్దిక సహాయ సహకారాలను అందించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ ర్యాలీ సందర్భంగా మార్క్సిజం, సోషలిజం వర్ధిల్లాలని, సామ్రాజ్యవాదం నశించాలని, అలాగే పారిశ్రామిక ప్రాంతంలో వంద పడకల ఈఎస్ఐ దవాఖానను ఏర్పాటు చేయాలని, ఎన్టిపీసీ లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అవినీతిని అరికట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని, బొగ్గు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని తదితర నినాదాలతో హోరెత్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం రామాచారి, ఎన్ బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, డి రాఘవరెడ్డి, ఎండి యాకుబ్, తుంగప్పిండి మల్లేష్, కాదాసి మల్లేష్, కే రాజ్ కుమార్, ఎం సాంబయ్య కే శివ మండల రాజయ్య లతో పాటు 100 మంది బైక్ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

## మేలైన ఆడ దూడల జన్మనిచ్చే వీర్యం అందుబాటులో ఉంది మల్లేశం



**ఓదెల/ పెద్దపల్లి నవంబర్11(అక్షరం న్యూస్)**
రైతులు పాడి పెంపకంపై దృష్టి సారించాలి.. రైతుల వ్యవసాయ%శీ%తో పాటు పాడి పశువుల పెంపక పై దృష్టి సారించాలని ఓదెల మండల పశు వైద్యాధికారి మల్లేశం సూచించారు. కరీంనగర్ పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ రాఘవ ఆధ్వర్యంలో పిట్టల ఏల్లయ్యపల్లి గ్రామం లో కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులకు దూడల పెంపకంపై అవగాహన కల్పించారు. నట్టలనివారణ మందులను, మినరల్ మిక్చర్ పౌడర్ ను అందించారు. గోపాలమిత్ర ద్వారా పశువులకు కృత్రిమ గర్భధారణ ద్వారా ఆడ దూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందిన్నారు. దీని విలువ 600 రూపాయలు ఉంటుందని ప్రభుత్వ రాయితీపై రైతులకు 250 రూపాయలకే అందిస్తున్నామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు 42, పశువులకు కృత్రిమ గర్భధారణ 4, పశువులకు అదేవిధంగా దూడల నట్ట నివారణ మందులు 26, దూడలకు తాగించారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్రులు ప్రవీన్, ఓదేలు చిపతి,మహేశ్, పశుసంవర్ధక శాఖ ఆఫీస్ సిబ్బంది ,మునేదర్, గణేష్, డైరీ ప్రెసిడెంట్ యాదగిరి స్వామి,పాడి రైతులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షులను ఘనంగా సన్మానించిన ఆవోపా సభ్యులు...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 11 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఆదివారం రోజున అవొపా వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన బుస్స దశరథం కి, జిల్లా కోశాధికారి చీకోటి నాగరాజు కి, వేములవాడ పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన సిద్ధం శెట్టి వేణు కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆవోపా వేములవాడ యూనిట్ అధ్యక్షులు వంగళ మహేశ్ మాట్లాడుతూ పోటాపోటీగా జరిగిన ఎన్నికల క్రతువు ముగిసిందని ఇక పేద ఆర్యవైశ్యుల అభ్యున్నతికి అందరూ కలిసికట్టుగా పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అవొపా గౌరవాధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి అమెటి శ్రీనివాస్, కోశాధికారి మద్ది సత్యనారాయణ,కార్యవర్గ సభ్యులు కట్కం జనార్ధన్ ,గజవాడ శ్రీనివాస్, బుస్స బుచ్చిబాబు,గజవాడ నాగరాజు, గుండ శ్రీకాంత్, నరాల శ్రీనివాస్, దాదాపు 50 మంది సభ్యులు ఆర్యవైశ్య పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 11 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా ఎండపల్లి లక్ష్మి గణపతి క్వారీలో మృతి చెందిన వలస కార్మికుడి కుటుంబానికి సుల్తానాబాద్ రాజారాణి గోదాంలో మృతిచెందిన యువకుడి కుటుంబాలకు రూ 30 లక్షల చొప్పున నష్టపరిహారం ఇప్పించాలని కుటుంబంలో ఒకరికి ఉపాధి కోసం ఉద్యోగం కల్పించాలని దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు ఈమేరకు సోమవారం ఉమ్మడి జిల్లా లేబర్ అధికారికి వినతిపత్రం అందజేశారు వలస కార్మికులకు కార్మిక రక్షణ చట్టాలు అమలు చేయాలని కోరారు ప్రమాదకర పని చేసే కార్మికులకు ఆయా సంస్థలు యాజమాన్యాలు భీమా సౌకర్యం కల్పించడం లేదని వాపోయారు తక్షణమే చర్యలు చేపట్టి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో అలువాల ప్రశాంత్ కండె కరుణాకర్ అలువాల శంకరయ్య పాల్గొన్నారు.

## తాటిచెట్టు పై నుంచి పడి గీత కార్మికుడు మృతి



**చిగురుమామిడి/కరీంనగర్/నవంబర్ 10 (అక్షరం న్యూస్)**
ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారిపడి మృతి చెందిన సంఘటన చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కక్కెర్ల కిష్టస్వామి (60) ప్రతి దినం లాగే ఆదివారం సాయంత్రం కల్లు గీయడానికి వెళ్ళాడు. చీకటి పడుతున్న కిష్టస్వామి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు,బంధువులు వెళ్లి వెతకగా... తాటి చెట్టు కింద విగత జీవిలా పడి ఉండడం చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతునికి భార్య, ముగ్గురు కొడుకులు ఉన్నారు.

## యువజన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన..ఎమ్మెల్యే విజయ్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, నవంబర్ 11 అక్షరం న్యూస్:**
మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సొన్నయిటెంకం శివరామకృష్ణ తండ్రి లస్మాయ్యా ఆదివారం సాయంత్రాన అనారోగ్య సమస్యతో మరణించినందున సోమవారం ఉదయాన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఇందులో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి (బాజీ పటేల్), జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, ఏఎంసి వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మండల మార్కెట్ డైరెక్టర్లు ఎనగంటి రవి, ధ్యాగేటి రామచంద్రం,గ్రామ శాఖ అధ్యక్షులు అల్లంల దేవేందర్ యాదవ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి ,మాజీ ఎంపిటిసిలు బంగారి రమేష్,పొట్టలా మొండయ్య,రానవేన శ్రీనివాస్, క్రాంతి కుమార్,తాండ్ర సురేష్, మద్దుల నరేష్,బబ్బిలి శ్రీనివాస్, బందెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు...

### - కాప్రా తాసిల్దార్ సుచరిత వెల్లడి...



**అక్షరంన్యూస్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని**
ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదని కాప్రా ఎమ్మార్వో సుచరిత అన్నారు. జవహర్ నగర్ లో ప్రభుత్వ భూములు అనేకం. అందుకని ఎప్పుడు ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు అని వార్తల్లో చక్కర్లు కొడుతూ ఉంటాయి. అందులో భాగంగానే గత రెండు మూడు రోజులలో ప్రభుత్వ భూములలో వెలసిన అక్రమ నిర్మాణాలను కప్రా ఎమ్మార్వో సుచరిత ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు మరియు సిబ్బంది సర్వేనెంబర్ 225 లోని అక్రమ నిర్మాణాలతో పాటు పలు సర్వేనెంబర్లలోని అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఎన్ని సార్లు హెచ్చరించిన భూకబ్జాదారులు వెనక్కి తగ్గకుండా ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడుతునే ఉన్నారు. ఇక నుండి ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఎమ్మార్వో సుచరిత హెచ్చరించారు.

## జాతీయస్థాయికి ఎంపికైన నోబెల్ హైస్కూల్ విద్యార్థులు



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 11 అక్షరం న్యూస్**
ఆదివారం రోజున జరిగిన రాష్ట్రస్థాయి ఆర్ జి ఎఫ్ క్రీడలను నిమ్మ పల్లి పాఠశాలలో నిర్వహించగా ఇందులో నోబెల్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో మంచి ప్రతిభా కనబరిచి నోబెల్ హై స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయి కి ఎంపిక కాబడిన విద్యార్థులు చూసినట్లయితే బాలికల కబడ్డీ విభాగంలో సాహితీ, అస్మిత, మధుమిక, శ్రీవిద్య, రిషిక శ్రీ ఎంపికయ్యారు. కోకో అండర్ 14 బాలికల విభాగంలో సాయి రిత్విక, శ్రీవిద్య ఎంపికయ్యారు. అదేవిధంగా బాలురు అండర్ 14 మరియు 17 విభాగంలో కబడ్డీలో పి. అభిరామ్, అంజనీ కుమార్, రాజా ఆశ్లేష్, . లక్ష్మీ వల్లభ అండర్ 14 కోకో విభాగం లో ఎంపికైన బాలురు మని చరణ్, ఈ. అస్మిత్ కుమార్, . పవన్, వెంకటేష్ కోకో అండర్ 17 విభాగంలో బాలురు . అంజిత్ కుమార్, సిద్ధార్థ,.సాత్విక్, సందవుద్దీన్, క్రికెట్ అండర్ 14 విభాగంలో రోహిత్ కుమార్ సౌమిక్. వాలీబాల్ క్రీడల్లో ఎంపికైన విద్యార్థులు. హర్షవర్ధన్,సూర్య ప్రకాష్ .హరినాథ్. రాహుల్, రోషన్ అదేవిధంగా అండర్12 ఇయర్స్ కోకో విభాగంలో ఎంపికైన విద్యార్థులు సంజయ్ లకు పాఠశాల కరస్పాండెంట్ మోహన్ రాజా శు భాకాంక్షలు తెలియజేశారు.

## విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్- 11 అక్షరం న్యూస్**
విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హిందీ అరబిక్ బెంగాలీ ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 ఆ సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని ఆదాపు కలెక్టర్ పేరు కొన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు అంకితభావంతో విధులను నిర్వర్తించాలి-డి.ఎస్.పి డి రఘు చందర్



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-** నేర నియంత్రణలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ,నేరాల నియంత్రణకై పోలీస్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్ లు నిర్వహించాలని, అంకితభావంతో విధులను నిర్వర్తించాలని డిఎస్పీ డి రఘు చందర్ సూచించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ లోని స్టేషన్ రికార్డ్స్ , సిడి ఫైల్స్, ఇతర రికార్డ్స్ పరిశీలించడం జరిగింది. పోలీస్ స్టేషన్ లో ఎక్కువ గా నమోదయ్యే కేసుల వివరాలను అడిగి తెలుసుకొన్నారు.పోలీసు స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ, పెట్రోల్ మొబైల్, టెక్ టీమ్స్ పనితీరు గురించి స్టేషన్ లోని సిబ్బందితో మాట్లాడి మరియు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావలన్నారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులుండాలని ఆదేశించారు.లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేర నియంత్రణలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అందుకు అనుగుణంగా ప్రజలకి వాటి ద్వారా కలిగే ప్రయోజనాలని అవగాహన కల్పించాలన్నారు. స్టేషన్ పరిధిలో జరిగే చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలపై కఠినంగా వ్యవహారించాలని,భూ విషయాల్లో జోక్యం చేసుకోవద్దని అదేశిస్తూ కోర్ట్ ల ద్వారా సమస్యలని పరిస్కరం చేసుకునే విధంగా ప్రజలకిసూచించాలన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి సిఐ ఎ.రామ్ నర్సింహారెడ్డి , ఎస్సై ఆర్ ఉమా సాగర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగులపై దాడిని ఖండించిన రెవిన్యూ శాఖ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు/ నవంబర్ 11/అక్షరం న్యూస్ /**

వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిమిత్తమై ప్రజాభిప్రాయల సేకరణకు వెళ్లిన ఆ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మరియు కొడంగల్ డెవలప్మెంట్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తదితర ఉద్యోగుల పై, అమానుషమైన దాడిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు రెవెన్యూ శాఖ ఖండించింది.తెలంగాణ ఉద్యోగుల పక్షాన నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక తాసిల్దార్ ముజాహిద్, ఉద్యోగస్తులు నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ ముజాహిద్ మాట్లాడుతూ, ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్, ఇతర ఉద్యోగస్తులపై దుండగులు తీవ్రంగా దాడి చేసి, విధ్వంసం సృష్టించి గాయపరిచిన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ప్రజా పాలనలో భాగమైన ఉద్యోగస్తులును కంటికి రెప్పలాగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని,ఇలాంటి దుశ్చర్యలుకు పాల్పడిన వారిపై, కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి చర్యలు భవిష్యత్తులో ప్రణరావృతమైతే పెద్ద ఎత్తున ప్రతిగటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, బూర్గంపాడు తాసిల్దార్ ముజాహిద్ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి-ఎంపీడీఓ బీరయ్య



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ - 11(అక్షరం న్యూస్ )**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ముస్తాబాద్ ఎంపీడీఓ బీరయ్య అన్నారు సోమవారం ముస్తాబాద్ మండల పరిది లోని గూడెం, అవునూర్, రామ లక్ష్మణ పల్లి గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్న కుటుంబ సర్వే ప్రక్రియను ముస్తాబాద్ ఎంపీడీవో బీరయ్య సోమవారం పరిశీలించారు. ఏన్యూమరేటర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఇచ్చిన ఫార్మేట్లో ఎలాంటి తప్పులు లేకుండా రాయాలని అన్నారు. కుటుంబ యజమాని చెప్పిన వివరాలు మాత్రమే పొందుపరచాలని సూచించారు. సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారుప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యూమరేటర్లుకు సమాచారం ఇవ్వాలని కోరారు ఆయనతోపాటు ఆయా గ్రామాలకు సంబంధించిన పంచాయతీ సెక్రెటరీలు,ఇతర అధికారులు పాల్గొన్నారు

# నలుగురిపై చర్యలు తీసుకోవాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 11.**

అధికారులతో అసభ్యకరంగా వ్యవహరిస్తున్న ఆ నలుగురిపై చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా అధికారులు కోరారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్ కు జిల్లా అధికారులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ..నలుగురు జర్నలిస్ట్ ల మూలంగా ఇబ్బందులు పడుతున్నాం..., వివరణ లేకుండా అవాస్తవాలను ప్రచారం చేస్తూ, సోషల్ మీడియాలో పోస్టింగ్ లు చేస్తున్న ఆ..నలుగురిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకుముందు కలెక్టరేట్ ఎదుట కలెక్టరేట్ ఉద్యోగులు నిరసనలు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా పౌర సంబంధాల అధికారి పసునూరి ప్రసాద్, మహబూబాబాద్ తాహశీల్దార్ భగవాన్ రెడ్డి, ఆరోగ్యశాఖ అధికారి వడ్డే బోయిన శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# ట్రినిటి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 11 అక్షరం న్యూస్**

ట్రినిటి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ నేటి నుంచి 12, 13, 14, రోజులలో ఘనంగా నిర్వహించబడుతుంది తెలిపారు ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఈ క్రీడోత్సవం దోహదపడుతుంది ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మమతా రెడ్డి సోమవారం రోజున ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ డివిస్ కుమార్ సిబిఎస్ఈ స్కూల్ ప్రిన్సిపాల్ రత్నమాల మరియు హాస్టల్ రహీమ్ రమేష్ పాల్గొన్నారు

# వసతులు కల్పించాలని కలెక్టర్ కి వినతి



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 11 అక్షరం న్యూస్**

వసతులు లేక ఇబ్బంది పడుతున్నామని పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చందపల్లి వద్ద గల ఇందిరమ్మ కాలనీ మరియు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రాంతంలో వాసులు కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసించే ప్రజలు సోమవారం రోజున కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు ముస్లిం లకు ప్రార్థన స్థలం మజీద్ లేకా చాల కాలలుగా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు ఇక్కడ మజీద్ కోరకు స్థలం కేటాయించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కి తెలంగాణ రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ మోబిన్ అబ్దుల్ మన్నన్ సయ్యద్సలావుద్దీన్ ఎండి అజ్మత్ వసీం రాజా నజ్జు లు పాల్గొన్నారు

# పేదప్రజలసంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)నవంబర్ 11:**

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మాజీ మంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండలకేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి , ఎమ్మెల్యే శ్రీహరి ముఖ్య అతిది గా హాజరయ్యారు. ఈసందర్భంగా మండలానికి సంబంధించిన 24 మంది లబ్ధిదారులకు 24 లక్షల రెండువేల 784 రూపాయల విలువగల చెక్కులను, అలాగే మంది సీఎం రిలీఫ్ ఫండ్ 17 మంది లబ్ధిదారులకు చెక్కులను అందచేశారు. లబ్దిదారులకు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు రాష్ట్రంలో ఇంటింటా కులగణనసర్వే నిర్వహిస్తున్నారు కనక ప్రజలు అధికారులకు సహకరించాలని వారు కోరారు రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా పేద ప్రజల సంక్షేమానికి ఆటంకం కలగవద్దనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో జనగామ ఆర్డీవో కే, గోపి రామ్ మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్రెడ్డి, తహసీల్దార్ ఎండి. మోహిస్సిన్, ఎంపీడీవో శ్రీనివాస్ , డీటీ శంకర్, ఆర్ఐ శరత్ చంద్ర , ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మారజోడు రాంబాబు, కోళ్ల రవి గౌడ్ నామాల బుచ్చయ్య, దేవేందర్రెడ్డి, లోనె శ్రవణ్ కుమార్, వివిధ గ్రామాల నాయకులు లబ్దిదారులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, కట్ల రంగారావు,



**ఖమ్మం /వైరా నవంబర్ 12 (అక్షరంన్యూస్)**

కేంద్ర మాజీ మంత్రివర్యులు, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి ని ఢిల్లీలోని లోది ఎస్టేట్స్ నందు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, కట్ల రంగారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు.కట్ల సంతోష్,రేచర్ల రాముడు,ప్రశాంత్ నాయుడు,నల్లమల్ల ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

# అకాడమర్ మరియు టీచ్ నూక్ కంపెనీలకు 5 మంది ఆర్జేసివిద్యార్థుల ఎంపిక..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 12 (అక్షరంన్యూస్)**

ఖమ్మం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో శనివారం నిర్వహించిన అకాడమర్ మరియు టీచ్రీక్ ప్రాంగణ నియామకాలలో ఆర్జేసీ కళాశాల విద్యార్థులు ఇంటర్వ్యూ లో విజయం సాధించారు. దీనిని ఉద్దేశించి కళాశాల చైర్మన్ ఆర్జేసి కృష్ణ ప్రసంగిస్తూ ఉద్యోగం కేవలం గౌరవం కోసం కాదని, బాధ్యతను గుర్తుచేయడం అని వారు విద్యార్థులకు సూచించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు వారు పనిచేసే ప్రాంతంలో విలువలతో కూడిన వ్యక్తిత్వం కలిగి ఉండాలని వారికి దిశానిర్దేశ్యం చేసారు.బెంగుళూరు కేంద్రంగా నడిచే ఎడ్యుటెక్ సంస్థ అయిన అకాడమర్ మరియు టీచ్ నూక్ కంపెనీలలో బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ ఉద్యోగానికి కళాశాలలో జరిగిన ప్రాంగణ నియామకాలలో 5 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కృష్ణ తెలిపారు. అకాడమర్, టీచ్నూక్ కంపెనీలకు అర్హత సాధించిన విద్యార్థులకు 3 నెలలు శిక్షణను ఇప్పిస్తారని ఈ సమయంలో వారికి నెలకు 20,000/- రూపాయలు స్టైఫండ్ అందుతుందని కళాశాల ప్రిన్సిపల్ ఏ. లింగయ్య తెలిపారు. శిక్షణ అనంతరం వార్షిక ఆధాయంగా 4 లక్షల నుండి 6 లక్షల వరకు అందుతుందని వారు తెలియచేసారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీచ్ నూక్ హెచ్.ఆర్. ఎగ్జిక్యూటివ్లు దివ్య, ఫెబీ మరియు అకాడమర్ హెచ్.ఆర్. ఎగ్జిక్యూటీవ్లు శశికుమార్, సాయి ప్రదీప్ లతో పాటు కళాశాల టీపీఓ సునంద పాలుగోన్నారు..

## మాజీ సర్పంచ్ పానుగంటి నాగభూషణం కి ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను



ఖమ్మం/ వైరా నవంబర్ 12 (అక్షరంన్యూస్)

చిన్న మునగాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పానుగంటి నాగభూషణం ఇటీవల అనారోగ్యం తోమృతి చెందారు. సోమవారం మాజీ సర్పంచ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ పరీక పల్లి శ్రీను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్ట్ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే ప్రజల మనస్సులో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న గొప్ప నాయకుడు అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ వారి కుటుంబ సభ్యులను ప్రగాడ సానుబుతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాపగంటి చిన్నబాబు, చుక్కయ్య, రత్తయ్య, తలారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్ ఆయకట్టు కు రబీ సాగు నీరు విడుదల పై తక్షణమే నిర్ణయం చేయాలి...



వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు తెలంగాణ

రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వినతి ...

ఖరీఫ్ సీజన్ కోతలు వచ్చి రబీ ప్రారంభం

అవుతున్న నీటి విడుదల పై స్పష్టత లేదు..

రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

ఖమ్మం/ వైరా నవంబర్ 12 (అక్షరంన్యూస్)

వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో సాగు భూములకు రబీ సీజన్లో రెండవ పంట కు సాగునీరు విడుదల పై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సోమవారం వినతి పత్రం అందజేశారు, ఇరిగేషన్ శాఖ కార్యాలయం లో డిఈ శ్రీనివాసరావు కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలు మరియు తెగుళ్ళు వలన పంట దిగుబడి తగ్గిపోయింది అని రబీ సీజన్లో రెండవ పంట సాగుకు నీరు విడుదల చేయాలి అని అన్నారు, వైరా రిజర్వాయర్ కాలువల ఆధునికీకరణ పనులు నిధులు మంజూరు అయిన సందర్భంలో రైతులు అధికారులు నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు అని ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని సాగు నీరు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.రబీ సాగు నీరు విడుదల పై చర్యలు తీసుకుంటామని వైరా ఎమ్మెల్యే రాందాసు నాయక్ హామీ ...ప్రభుత్వ ఉన్నత అధికారులు తో మాట్లాడి రెండోవ పంట కు సాగు నీరు విడుదల చేయడం జరుగుతుంది అని దీని పై బుధవారం రైతులతో సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు

శీలం నర్సిరెడ్డి ,ఎదూనూరి సీతారాములు, మచ్చా వెంకటేశ్వరరావు,రైతు సంఘం నాయకులు మచ్చా మణి, ,పైడిపల్లి సాంబశివరావు ,కురుగుంట్ల శ్రీనివాసరావు,బెజవాడ వీరభద్రం, హరి వెంకటేశ్వరరావు, పల్లె బోయిన కృష్ణ, కామినేని రవి, అమరనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతం..



అన్నదానం ప్రారంభ కార్యక్రమంలోడీసీసీబీ డైరెక్టర్, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 12 (అక్షరంన్యూస్)ఎంతో దీక్షతో, నిష్టతో అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం పూర్వజన్మ సుకృతమని ఎంతో నిష్టతో, అన్ని దీక్షలు కంటే అయ్యప్ప దీక్ష చాలా కఠినమని డీసీసీబీ డైరెక్టర్, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. సోమవారం నాడు కామేపల్లి లో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా అయ్యప్ప స్వాములకు మంద్రు పుల్లయ్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన నిత్య అన్నదాన కార్యక్రమ%శీ% లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మల్లి బాబు యాదవ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దైవ సంకల్పం లేనిది మానవుడు వల్ల ఏమి జరగదని, ఎవరి ద్వారానో ఏదో ఒక రూపంలో పుణ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వాహకులైన 32వ పడి గురుస్వామి మంద్రు పుల్లయ్య స్వామి ని మల్లి బాబు యాదవ్ తో పాటు అయ్యప్ప స్వాములు ఘనంగా సత్కరించారు. మకర జ్యోతి స్వరూపమైన అయ్యప్ప ఆశీస్సులుతో గ్రామాలు పాడిపంటలతో పచ్చగా కళకళలాడాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం రమేష్, మురళి రామారావు హనుమంతు బిక్షం,శీలం పుల్లయ్య కొర్ర రాములు అర్జున్, చిన్న అభిరాం నాగరాజు, చరణ్ మరియు తదితర అయ్యప్ప స్వాములు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## వికారాబాద్ కలెక్టర్ పై దాడిని ఖండిస్తూ... నిరసన తెలిపిన వైరా రెవిన్యూ అధికారులు, సిబ్బంది..



ఖమ్మం/వైరా నవంబర్ 12 (అక్షరంన్యూస్)

వికారాబాద్ కలెక్టర్ పై అంతేకాక డిప్యూటీ కలెక్టర్ కొడంగల్ తహసీల్దార్ దాడిని ఖండిస్తూ వైరా రెవిన్యూ శాఖ అధికారులు సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా వైరా తహసిల్దార్ కెవి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులపై దాడి చేయడం హేయమైన చర్య అని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.. దాడి చేసిన వారిపై వెంటనే తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.. డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వరరావు , శ్రీకాంత్ తో పాటు రెవెన్యూ సిబ్బంది నిరసన వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు..

## ఐక్య క్రిస్మస్ పోస్టర్ ఆవిష్కరణ..



డిసెంబర్ 12న ఐక్య క్రిస్మస్ సంబరాలు..

ఐక్య క్రిస్మస్ సంబరాల్లో పాల్గొని ఆశీర్వాదం పొందండి..

ఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్

ఖమ్మం /తల్లాడ నవంబర్ 12 (అక్షరంన్యూస్)

కల్లూరు పట్టణ కేంద్రంలో డిసెంబర్ 12న జరిగే

ఐక్య క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించనునట్లు అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి ఎనోష్ కుమార్ అన్నారు. సోమవారం టిజియం ప్రేయర్ టవర్ నందు జరిగిన మండల సేవకుల సమావేశం మండల అధ్యక్షులు తేళ్ళ ఎబినేజర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 12న జరిగే ఐక్య క్రిస్మస్ సంబరాలు పోస్టర్ను జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు తేళ్ల నిర్మల్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. డిసెంబర్ 12న ఐక్య క్రిస్మస్ సంబరాలకు క్రిస్మస్ సందేశం అందించుటకు రాజా ఫెయిత్ మినిస్ట్రీస్ హైదరాబాద్ ఫాస్టర్ రాజా హెబెల్ రానున్నారని తెలియజేశారు. ప్రతి ఒక్కరు పాల్గొని సభను జయప్రదం చేయాలని దైవఆశీర్వాదం పొందాలని వారు కోరారు. ఈ సభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఐక్య క్రిస్మస్ సంబరాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా క్రిస్మస్ గీతాలాపన, క్యాండిల్ సర్వీస్, చిన్నారుల ఆధ్యాత్మిక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి డేవిడ్ రాజు, బ్రదర్ తెళ్లురి సంజీవరావు, పాస్టర్స్ జాన్ పరంజ్యోతి, జీవన్ కుమార్ ,రాజశేఖర్, సుందర్ రాజు, సమర్పణ పాల్, తిమోతి, జీవి దాసన్న, సంతోష్ కుమార్, నిఖిల్,పిడి దాసు,నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కెనడి రాజు పలువురు సేవకులు పాల్గొన్నారు.

## నేడే సిపిఐ(ఎం) వైరా పట్టణ మహాసభ..



మహాసభకు అన్ని ఏర్పాట్లు పూర్తి...

వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్.

ఖమ్మం/ వైరా నవంబర్ 12 (అక్షరంన్యూస్)

సీపీఐ(ఎం) మహాసభకు వైరా పట్టణం ముస్తాబైంది. మంగళవారం బ్రాహ్మణపల్లిలోని కామశెట్టి కళ్యాణ మండపంలో జరుగనున్న సిపిఐ (ఎం) వైరా పట్టణ 15వ మహాసభకు కార్యకర్తలు, నాయకులు ఎర్రతోరణాలు, ఎర్రజెండాలతో అలంకరణ చేశారు. డివైడర్ల వెంట ఎర్రతోరణాలు పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. బందేల ఫౌల్ నగర్, చిత్తారు నాగమ్మ ప్రాంగణంలో నిర్వహిస్తున్నా మహాసభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీపీఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి తెలిపారు. ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను చర్చించి ప్రజా పోరాటాల రూపకల్పన జరుగుతుందన్నారు. పాలకులు మారుతున్నా ప్రజల సమస్యలు పరిష్కారం కావటం లేదని, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుందని, ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాలు ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ మాచర్ల భారతి, కామ్రేడ్ కళ్యాణం వెంకటేశ్వరరావు, కామ్రేడ్ భూక్యా వీరభద్రం, కామ్రేడ్ బొంతు రాంబాబు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ మాదినేని రమేష్, కామ్రేడ్ మెరుగు సత్యనారాయణ హాజరవుతున్నారని, కేంద్రంలోని బీజేపీ విధానాలు వలన సమాజంలో పెరుగుతున్న అంతరాలను, పాలకుల తీరుపై మహాసభలో ముఖ్య అతిధులు దిశానిర్దేశం చేస్తారన్నారు.

## వైరా శిరిడి సాయి మందిరంలో దీపోత్సవం..



ఖమ్మం/ వైరా నవంబర్ 12 (అక్షరంన్యూస్)

వైరా శిరిడి సాయి మందిరంలో కార్తీక మాసం రెండవ సోమవారం దీపోత్సవం నిర్వహించారు. కార్తీక మాసం రెండవ రోజు మండలంలోని స్థానాల లక్ష్మీపురం లో ఉన్న శ్రీ రామలింగేశ్వర దేవాలయం పట్టణంలోని శ్రీ హరి హర సుత అయ్యప్ప క్షేత్రం పూర్వ శివాలయం లో శివునికి కార్తీక అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నాలుగు గంటల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకంలో పాల్గొన్నారు భక్తులు రెండో సోమవారం నాడు పుట్టలో పాలు పోసి నాగేంద్రుని స్మరించుకొని దీప దూప నైవేద్యాలతో హారతి ఇచ్చారు. అనంతరం పుట్ట

చుట్టూ తిరుగుతూ కోరిన కోరికలు నెరవేరాలని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం శివాలయాల్లో ధ్వజస్తంభం ముందు కార్తీక దీపాలు వెలిగించి శివుని దర్శించుకున్నారు. శ్రీ కోదండ రామాలయం లో స్థానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో

శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో పూర్వ పాత శివాలయంలో ఆకాశదీపోత్సవం నిర్వహించారు. శ్రీ బ్రహ్మ సూత్రాత్మక భవాని శంకర్ స్వామి సమేత

శ్రీ శిరిడి సాయి మందిరంలో భక్తుల మధ్య దీపోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. దీపోత్స కార్యక్రమాన్ని మందిరంలో ఆశిష్ పాండే నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు దీపోత్సవ కార్యక్రమంలో మాదినేని దుర్గా ప్రసాద్ సునీత దంపతులు రంగా సత్యనారాయణ వాసవి దంపతులు మందిర కోశాధికారి లగడపాటి బోస్ మిద్దె చిన్న సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## మావోయిస్టుల కదలికలపై అధికారులతో సమన్వయ సమావేశంలో... రాష్ట్ర డీజిపి డా.జితేందర్ ఐపిఎస్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు/ నవంబర్ 11/ అక్షరం న్యూస్/

తెలంగాణ రాష్ట్ర డిజిపి డా.జితేందర్ ఐపిఎస్ హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాక ఐటీసి గెస్ట్ హౌస్ నకు చేరుకున్నారు.డీజిపితో పాటు డీజీపీ ఇంటిలిజెన్స్ శివధర్ రెడ్డి ఐపీఎస్,మల్టీ జోన్-1 ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ లు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.వీరితో పాటు ఇతర సిఆర్పిఎఫ్ అధికారులు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్, ములుగు జిల్లా ఎస్పీ డా.శభరీష్ ఐపిఎస్,భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్,గ్రేహౌండ్స్ ఎస్పీ రాఘవేందర్ రెడ్డి, ట్రైనీ ఐపిఎస్ లు కూడా పాల్గొన్నారు.ముందుగా సమన్వయ సమావేశానికి విచ్చేసిన డీజిపికి, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ స్వాగతం పలికారు.అనంతరం పాల్గొన్న అధికారులతో సమన్వయ సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా, సమావేశంలో పాల్గొన్న అధికారులందరూ ప్రస్తుతం సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై ప్రస్తుత స్థితిగతులను డీజిపికి వివరించారు.ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుని,అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తెలంగాణ,చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో పనిచేసే అధికారులు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు.పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం పాటిస్తూ, పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమాయకులైన ఆదివాసీలను అభివృద్ధికి,సంక్షేమానికి దూరం చేస్తూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా ఇతర సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నాయని అన్నారు.కానీ మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనాయకులు తమ ఉనికిని చాటుకోవడానికి ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ,అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటూ, దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.అనంతరం డిజిపి తో పాటు అధికారులందరూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు.

## దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించిన స్థానికులు...




అక్షరంన్యూస్: జవహర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని భావనాఋషి సహకార సంఘం పద్మశాలి టౌన్ షిప్ లో గత కొన్ని రోజులుగా తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి. ఆదివారం రాత్రి నిర్మాణం జరుగుతున్న ఇంటిలో కాప్రా సాయిబాబా నగర్ కు చెందిన రమేష్ అని దొంగను పట్టుకుని జవహర్ నగర్ పోలీసులకు అప్పగించారు. అదుపులోకి తీసుకున్న దొంగను పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. పద్మశాలి టౌన్ షిప్ లో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయని పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని భాదితుల నుండి విమర్శలు వెల్లువెత్తున్నాయి.

## ఇది రైతుల ప్రభుత్వం... ఇందిరమ్మ రాజ్యం ..



ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన..

వరి ధాన్యాన్ని ఏఒక్క రైతుకు ఇబ్బందులు

లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..

వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

ఖమ్మం/వైరా నవంబర్ 12 (అక్షరంన్యూస్)

ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాం ప్రారంభోత్సవము

సోమవారం వైరా వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ లో డిసిఎంఎస్ ద్వారా ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాని ముఖ్య అతిథిగా

వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పాల్గొని ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది రైతుల ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఏఒక్క రైతుకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున తెలంగాణ రాష్ట్రం అంతటా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి గ్రేడ్ వన్ ధాన్యాన్ని క్వింటాకి 2320 రుపాయలు చోప్పున మద్దతు ధర తో కొనుగోలు చేసి నేరుగా రైతుల ఎకౌంటు లో 10 రోజులో వారికి రావలసిన నగదును జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఎదూనూరి సీతారాములు, వైరా పురపాలక సంఘం అధ్యక్షుడు సూతకాని జైపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి దానియేలు,బి.డి.కే రత్నం,రాంపూడి రోశయ్య, మచ్చ బుజ్జి, పొదిలి హరినాథ్, సూర్యదేవర శ్రీధర్ ,పాలేటి నరసింహారావు,బోళ్ళ గంగారావు,పణితి శ్రీను, మిట్టపల్లి నాగి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, బత్తుల గీత, లక్ష్మీబాయి, దార్నా రాజశేఖర్, కొల్లి రమేష్, ఖమ్మం మీరా, కర్నాటి హనుమంతురావు,కట్ల సత్యం, అధికారులు

వ్యవసాయ శాఖ ఏడిఏ కరుణ శ్రీ, వ్యవసాయ శాఖ మండలం అధికారి మంజఖన్, వైరా వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ కార్యదర్శి బేగం , రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదుత్పాదక సంస్థల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో కేటిపిఎస్ ఓ.అండ్.ఎం 7వ దశ జట్టు విజయం



విజయం సాధించిన కబడ్డీ క్రీడాకారులను అభినందించిన సి.ఈ: పాలకుర్తి వెంకటేశ్వరరావు


భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ నవంబర్.11/ అక్షరం న్యూస్‌బీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుదుత్పాదక సంస్థల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఈ నెల 7,8,9 తేదీలలో కేటిపిఎస్ కాలని లోని విద్యుత్ కళాభారతి గ్రౌండ్ లో హెూరాహెూరీగా సాగాయి. కాగా విద్యుదుత్పాదక సంస్థల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో కేటిపిఎస్ ఓ.అండ్.ఎం 7వ దశ జట్టు విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈసందర్భగా కప్పు గెలిచిన కబడ్డీ క్రీడాకారులను సి.ఈ పాలకుర్తి వెంకటేశ్వరరావు ఏస్.సి ఈగుపతి , డి.ఈ టి శేఖర్ బాబు, సివిల్ ఈ.ఈ రవీందర్ నాయక్ అభినందించారు. కేటిపిఎస్ ఓ.అండ్.ఎం 7వ దశ జట్టు క్రీడాజరులైన బి.రమేష్(కెప్టెన్),యమ్. వేమా రెడ్డి(వైస్ కెప్టెన్) , పి. నరసింహారావు, ఆర్. వేణు,ఆర్. హేమంత్ కుమార్, టి. మోహన్,డి. రామరాజు, పి. సతీష్, డి. మహేష్, యమ్. రాజేందర్, బి.రవీందర్, యమ్.డి. జాకీర్, యస్.కె. సయ్యద్, ఎం.డి.అమీన్, రాజేందర్, బి. వెంకటేశ్వర్లు(కోచ్), యస్. రాంబాబు (మేనేజర్) లను 7వ దశ స్పోర్ట్స్ సెక్రటరీ మహేష్(ఎ.ఈ ) అభినందించారు.

# పంచాకుకుట శివాలయ ఆలయాంలో ప్రత్యేక పూజలు నిరహించిన బిజెపి రాష్ట్ర నాయకు.. డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్



హన్మకొండ జిల్లా /ఆత్మకూరు మండలం /అక్షరం న్యూస్ :హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పంచకూట శివాలయ ఆలయాన్ని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్ రావు ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచకూట పార్వతి దేవి సమేత మహాదేవ స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ 11వ శతాబ్దపు కాలం నాటి ఈ ఆలయాన్ని పున : నిర్మాణం చేయాలనే సంకల్పంతో ఐదు సంవత్సరాల కృషిచేసిన ఆలయ పున: నిర్మాణ కమిటీని అభినందించారు.సహకరించిన దాతలకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆ పరమేశ్వరుని దీవెనలతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. మండల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సేవలకు భద్రాద్రి జిల్లా ఎంపిక



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.11/ అక్షరం న్యూస్ :గిరిజన గ్రామాల్లో ఆరోగ్య సేవలను మెరుగు పరచడానికి మరియు ఆరోగ్య శ్రీ ద్వారా అందించే వైద్య సేవలను ఆన్లైన ద్వారా నమోదును చేయడానికి పైలెట్ ప్రాజెక్టుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు సంగారెడ్డి జిల్లాలను ఎంపిక చేయడం జరిగింది. ఈసందర్భగా డిప్యూటీ డెరక్టర్ ఆరోగ్య శ్రీ కార్తీక్ రెడ్డి మరియు కో ఆర్డినేటర్ ఆరోగ్య శ్రీ డా.మాధవరావు జిల్లా కలెక్టరేట్ సముదాయం లోని జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ తో సమావేశమయ్యారు. ఈసందర్భగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పి.హెచ్.సిల పరిధిలో ఎలక్ట్రానిక్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఈహెచ్.ఐ.ఎంఎస్) సేవలను అమలు చేయాలని ,గిరిజన గ్రామాల్లోని ప్రజలకు ఆరోగ్య శ్రీ సేవలను ఆన్లైన్ ద్వారా ఎలా పొందాలో వివరించటం, మరియు వ్యాధి యొక్క లక్షణాలను నిర్ధారించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో చంద్రశేఖర్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ హరి ప్రసాద్, సలిత, డిప్యూటీ డెమో ఫైజ్ మొహిఉద్దీన్ పాల్గొన్నారు.

# డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ శివకుమార్ జన్మదిన వేడుకలు



భద్రాద్రి జిల్లా/ మణుగూరు/ నవంబర్.11/ అక్షరం న్యూస్ : తెలంగాణ డాక్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ డా.శివకుమార్ జన్మదినం సందర్భంగా డాక్టర్స్ అసోసియేషన్ మణుగూరు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఈసందర్భగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ మీ భవిష్యత్తు మరింత శోభాయమానంగా, ఉన్నతంగా, మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, సంపూర్ణ ఆయురారోగ్యాలతోనిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ నాయక్,డా. నిశాంత్,డా. దినేష్,డా. మురళీ కృష్ణ, డిప్యూటీ డెమో ఫైజ్ మొహిఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఒలింపిక్స్ లో రాష్ట్రం నుండి బంగారు పతకం సాధన లక్ష్యంగా చర్యలు.....

రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డిరాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకులాల పదవ జోనల్ స్థాయి విద్యార్థినుల క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం /తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్)

రాబోయే ఒలంపిక్స్ లో మన తెలంగాణ రాష్ట్రం నుంచి బంగారు పతకాలు సాధించే క్రీడాకారులను తయారు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.సోమవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి వైరా పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆవరణలో నిర్వహించిన పదవ జోనల్ స్థాయి విద్యార్థినుల క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 3 రోజుల పాటు జరిగే పదవ జోనల్ స్థాయి విద్యార్థినుల క్రీడా పోటీలు నేడు ప్రారంభమయ్యాయని, ఖమ్మం ఉమ్మడి జిల్లా పరిధిలోని 14 సాంఘీక సంక్షేమ గురుకులాల్లోని సుమారు 1190 మంది పిల్లలతో వైరా పాఠశాలలో క్రీడా పోటీలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 చోట్ల ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రభుత్వ పని తీరు ఎలా ఉందో గమనిస్తున్నారని మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చి 11 నెలలు అవుతుందని, విద్యా, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 657 కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించామని మంత్రి అన్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో పెండింగ్ ఉన్న టీచర్ల బదిలీలు, పదోన్నతులు, నియామక ప్రక్రియను పారదర్శకంగా ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల మంది టీచర్లకు బదిలీలు పదోన్నతులు లభించాయని, మెగా డీఎస్సీ ద్వారా 11 వేలకు పైగా కొత్త టీచర్లు నియమించామని అన్నారు.ఇందిరమ్మ రాజ్యం రాగానే ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఉద్యోగస్తులకు ఒకటో తేదీ జీతాలు అందించామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు నిరుత్సాహానికి గురి కాకుండా కార్పోరేట్ కు దీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 150 కోట్లు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలు నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. నవంబర్ 14న మరో 60 స్కూళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని మంత్రి అన్నారు. పేదలు ఇబ్బంది పడవద్దని ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ మెస్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. ఆడపిల్లలకు ఉన్న ఇబ్బందులను తొలగించేందుకు కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని మంత్రి తెలిపారు. పేదలకు మంచి వసతులు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.రాబోయే ఒలింపిక్స్ లో మన భారతదేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి బంగారు పతకాలు సాధించే విధంగా క్రీడలను ప్రోత్సహించాలని, చదువు ఒకటే కాకుండా క్రీడలలో కూడా విద్యార్థులకు శిక్షణ అందించాలని, చదువుకున్న విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఇటీవలే ప్రారంభించుకున్నామని, అదే విధంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చిన్న దేశం సౌత్ కొరియా 16 బంగారు పతకాలు సాధించిందని, అక్కడ విధానాలను పరిశీలిస్తూ, మేధావులను సంప్రదిస్తూ రాబోయే ఒలింపిక్స్ పోటీలో ఎక్కువ బంగారు పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. క్రీడలతో పాటు చదువుపై మంచి దృష్టి పెట్టి తల్లిదండ్రులకు, గురువులకు, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకుని రావాలని, పదవ జోనల్ క్రీడా పోటీలు విజయవంతంగా పూర్తి కావాలని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, విద్య, వైద్యం, వ్యవసాయం పై మన జిల్లా మంత్రివర్యులు ప్రత్యేక దృష్టి సారించారని, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వస్తువుల కల్పనకు చర్యలు తీసుకున్నామని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచేందుకు కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. మంత్రి చొరవతో చాలా రోజులుగా పెండింగ్ ఉన్న డైట్, కాస్మొటిక్ ఛార్జీలను సైతం ప్రభుత్వం పెంచిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో పిల్లలకు ఆంగ్ల భాష బోధన, మధ్యాహ్న భోజన నాణ్యత, క్రీడల పట్ల మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని, అందులో భాగంగా ఈరోజు జోనల్ కార్యక్రమం పెట్టామని, అంతర్జాతీయ పాఠశాలల పోటీలకు తక్కువ కాకుండా ఇక్కడ పోటీలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులంతా జరిగే క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని, గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు.

కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, గొప్ప హెూదాల్లో ఉన్న అధికారులు,

ప్రజా ప్రతినిధులు హస్టల్లలోనే చదివారని, క్రీడలలో గెలుపోటములు, చిన్న, చిన్న దెబ్బలు తాకడం సహజమని, విద్యార్థులు ఉత్సాహంతో పోటీలలో పాల్గొనాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం హాస్టల్స్ లో పిల్లలకు మంచి నాణ్యమైన ఆహారం అందాలని డైట్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. పేద విద్యార్థులు తల్లిదండ్రులకు భారం కాకుండా అన్ని అవసరాలు ప్రభుత్వమే తీర్చే దిశగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. విద్యార్థులు బాగా చదివి పెద్ద, పెద్ద ఉద్యోగాలు చేయాలని, గొప్ప లక్ష్యాలను సాధించి రాష్ట్రానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల జోనల్ అధికారిణి కొప్పుల స్వరూపారాణి, డి.సి.ఓ. రాజ్యలక్ష్మి, వైరా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. సమత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వివిధ గురుకులాల విద్యాలయాల ప్రిన్సిపాల్ లు, జోనల్ గేమ్స్ రూరల్ ఓవరాల్ ఇంచార్జ్ కె. శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, టీచర్స్, గురుకులాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపిక్స్ లక్ష్యంగా క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం..

రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

గురుకుల విద్యార్థులను క్రీడల్లో మెరికల్లా తీర్చిదిద్దుతాం..

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.

అట్టహాసంగా ప్రారంభమైన 10వ జోనల్ స్థాయి జోనల్ స్పోర్ట్స్ మీట్-2024..

ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్ముల్ ఖాన్

సంక్షేమ గురుకులాల జాయింట్ సెక్రెటరీ కంభంపాటి శారద....

జోనల్ ఆఫీసర్ కొప్పుల స్వరూప రాణి.




ఖమ్మం/వైరా నవంబర్ 12 (అక్షరంన్యూస్)

ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారతదేశానికి ఒలంపిక్స్ లో సరైన స్థానం తీసుకురావడం కోసం ప్రత్యేక ప్రణాళికతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో పదవ జోనల్ స్థాయి జోనల్ స్పోర్ట్స్ మీట్-2024 ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇందిరమ్మ రాజ్యంలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని విద్యార్థులు ఆ అవకాశాల్ని ఉపయోగించుకొని ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరిగే జోనల్ స్థాయి క్రీడల్లో విద్యార్థులు సోదర భావంతో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఆయన ఉద్బోదించారు. సంక్షేమ గురుకులాలు భవిష్యత్తులో ఇంటిగ్రేటెడ్ గురుకులాలుగా మరింత నాణ్యమైన, విద్యార్థికి అవసరమైన నైపుణ్యాల్ని అందిస్తామన్నారు. గురుకులంలోని

ప్రతి విద్యార్థి చదువుతోపాటు సర్వతో ముఖాభివృద్ధికి అవసరమైన క్రీడలు, సాంస్కృతిక నైపుణ్యాల పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు . విద్యార్థులు అన్ని అవకాశాలను ఉపయోగించుకొని క్రమశిక్షణతో ఎదగాలని ఆయన సూచించారు. 4వ జోన్ జోనల్ ఆఫీసర్ కొప్పుల స్వరూప రాణి అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జాయింట్ సెక్రెటరీ కంభంపాటి శారద గురుకుల క్రీడాప్రతిభను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో విద్యార్థులు సాధించిన జాతీయ అంతర్జాతీయ ప్రతిభ పాటవాలను ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. అదేవిధంగా విశిష్ట అతిథిగా హాజరైన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గాన్ని క్రీడల్లో ముందుకు తీసుకుపోవడానికి ముఖ్యమంత్రి మరియు మంత్రి పొంగులేటి సహకారంతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో వైరా నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు తీసుకుంటానని ఈ సందర్భంగా తెలిపారు. విద్య వైద్యంతో పాటు క్రీడల్లోనూ సమప్రాదాయత ఇస్తూ ప్రతిభ చూపే విద్యార్థులను క్రీడాకారులను ఒలంపిక్స్ లక్ష్యంగా తీసుకుపోవడంలో ముందుంటానని ఈ సందర్భంగా తెలిపారు.

కార్యక్రమంలో ముందుగా జోనల్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచికగా జాతీయ జెండా, ఒలంపిక్స్,జోనల్ క్రీడా పతాకాలను మంత్రివర్యులు, ఎమ్మెల్యే మరియు

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ లు ఎగురవేశారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన గౌరవ వందన

మార్చ్ ఫాస్ట్ ఒళ్ళు గగుర్పాటుచేలా కొనసాగింది..

అనంతరం జోనల్ స్పోర్ట్స్ మీట్ వివరాలు ఇన్చార్జ్

కె శ్రీదేవి క్రీడా వివరాలను వేదికకు పరిచయం చేశారు.. వైరా బాలికల గురుకుల విద్యార్థినులు స్వాగత నృత్యం అలరించింది..ఈ కార్యక్రమంలో సంక్షేమ గురుకులాల జాయింట్ సెక్రెటరీ కంభంపాటి శారద జోనల్ ఆఫీసర్ కొప్పుల స్వరూప రాణి, స్థానిక ప్రిన్సిపల్ డాక్టర్ డి సమత, గురుకుల ప్రిన్సిపల్స్ చావా జ్యోతి, ఎం. పద్మావతి, పివి పద్మావతి ,మీసాల సునీత, జ్యోతి లిల్లీ ,విజయదుర్గ, విజయ్ కుమారి, మైథిలి, ఎం స్వరూప రాణి, ఐనాల సైదులు రామయ్య బక్క నాగేశ్వరరావు రిణాధారి, కుసుమ, శివకుమారి, విజయ నిర్మల, జోనల్ సూపరిండెంట్ సంజీవరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, టి. సాయి కిరణ్, ఫిజికల్ డైరెక్టర్లు మాధవిలత, స్వరూప, న్యాన్సీనయోమి, రజిత, దీప్తి ,సుజాత, ఉపాధ్యాయ అధ్యాపకులు ఫిజికల్ డైరెక్టర్లు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జోనల్ స్పోర్ట్స్ మీట్లో మొదటి రోజు అథ్లెటిక్స్ పోటీల్లో విజేతలు వీరే..అండర్ 17 విభాగంలో..

1500 మీటర్స్ పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు అక్విలసాయిశ్రీ (ములకలపల్లి) డి సాగరిక (టేకులపల్లి), పి కీర్తి నందన

( వైరా)800 మీటర్స్ పరుగు పందెంలో..

ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా

బి హనీ (దానవాయిగూడెం) ఎం హర్షిని (ఇల్లందు )డి సాగరిక (టేకులపల్లి)

అండర్ 19 విభాగంలో..

1500 మీటర్స్ పరుగు పందెంలో ప్రథమ ,ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా ఎన్ భావన (ములకలపల్లి)

800 మీటర్స్ పరుగు పందెంలో వి. లావణ్య( కల్లూరు) యు తేజస్విని (అంబేద్కర్ జూనియర్ కాలేజ్ ఖమ్మం )టి తేజ (వైరా) విద్యార్థులు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు లో నిలిచారు.

వీరికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రా%శీ%దాస్ నాయక్ ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజముల్ ఖాన్ లు బహుమతులు ప్రధానం చేశారు.

# ఏఆర్ అడిషనల్ డీసీపీగా భాధ్యతలు స్వీకరించిన కుమారస్వామి..



సీసీఆర్బీ ఏసీపిగా భాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డి..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 12 (అక్షరంన్యూస్)

ఏఆర్ అడిషనల్ డీసీపీగా సిహెచ్. కుమారస్వామి, సీసీఆర్బీ ఏసీపిగా పి.రవీందర్ రెడ్డి సోమవారం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# భద్రాద్రి జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ యూనిట్ ప్రెసిడెంట్ గా డా. బాలాజీ నాయక్ ఎన్నిక



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.11/ అక్షరం న్యూస్ : (టిపి.హెచ్.డిఎ) తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ప్రెసిడెంట్ ఎన్నిక కొత్తగూడెం ఫారెస్ట్ డివిజన్ కార్యాలయంలో జరిగింది. తెలంగాణ గవర్నమెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివారావు అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ బాలాజీ నాయక్ ఎన్నికయ్యారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి ...



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం /తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్ లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్, జిల్లా అధికారులను ఆదేశించారు.

వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన బట్టు రంగయ్య తాను కుష్టు వ్యాధితో బాధపడుతూ గతంలో వికలాంగుల పెన్షన్ పొందానని, ప్రస్తుతం వికలాంగ ధృవీకరణ సర్టిఫికెట్ గడువు ముగిసినందున ఫించన్ రావడం లేదని, తనకు సదరం సర్టిఫికెట్ , ఫించన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డిపిఎం చేయూతకు రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కొణిజర్ల మండలం సాలెబంజర గ్రామానికి చెందిన బి.రాజేశ్వరి ఖమ్మంకు చెందిన శ్రీ జయ వీలాసిని డెవలపర్స్ కన్స్ట్రక్షన్ ఎండి 17 లక్షల రూపాయలు ఇవ్వాల్సి ఉందని, ఆ డబ్బులు అడిగితే గిరిజన మహిళ నైన తనను ఫోన్ లో తిడుతూ రివాల్వర్ తో చంపుతానని బెదిరిస్తున్నారని, తనకు రక్షణ కల్పించి అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ రావలసిన పైకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఏసిపికు రాస్తూ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైరా మండలం గొల్లపూడి గ్రామానికి బోస్ బాబు రెవెన్యూ గ్రామం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణను ఆక్రమించి ఎయిర్టెల్ సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నారని ఫిర్యాదు చేయగా, జిల్లా విద్యా శాఖ అధికారికి పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.

బోనకల్ మండలం పెద్దబీరపల్లి గ్రామానికి చెందిన పి. సుమిత్ర సర్వే నెంబర్ 575 లో ప్రభుత్వం సుమారు 40 మందికి అసైన్ పట్టాలు పంపిణీ చేసిందని, అందులో తనకు 2 ఎకరాలు కేటాయించిందని, పట్టా పాస్ పుస్తకం కూడా ఉందని, తన భూమిలో 20 గుంటల భూమిని నాగబోయిన రమాదేవి ఆక్రమించిందని, ఆ భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

అంతకుముందు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ ప్రజావాణి, మైనార్టీ సంక్షేమ దినోత్సవ కార్యక్రమాల్లో డిఆర్వో రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో ఘనంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.11/ అక్షరం న్యూస్ : భారతరత్న, తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజా ద్ జయంతిని పురస్కరించుకొని

తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల కొత్తగూడెం నందు జాతీయ విద్యా దినోత్సవం, మరియు జాతీయ మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో జమాఅతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు ఓమార్ షారుఖ్, కొత్తగూడెం ఉర్దూగర్ సెక్రెటరీ మహమ్మద్ షరీఫ్, ముస్లిం ఐక్యవేదిక పాల్వంచ పట్టణ అధ్యక్షులు రెహేమాన్, జమాఅతే ఇస్లామీ హింద్ మహిళ విభాగం నుండి షహనాజ్, పాఠశాల ప్రిన్సిపల్ ఫర్వీన్ బేగం, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 11(అక్షరం న్యూస్):



మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని మల్లారం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన నాగిళ్ళ రాజు (38) కూలి పని చేస్తూ జీవించేవాడు. రాజుకు భార్య సుజాత, ఇద్దరు పిల్లలు(రాహుల్, వైష్ణవి) ఉన్నారు.గత 5 సంవత్సరాల కాలం నుండి రాజు మద్యానికి బానిసయ్యాడు. భర్త వేధింపులు భరించలేక సుజాత తన తల్లిగారింటికి వెళ్ళిపోయింది. దీంతో మానసిక స్థితి బాగులేక, ఒంటరిగా జీవించలేక ఆదివారం వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

# ముస్లీంలకు జిల్లాలో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ..



విద్యా, ఉపాధి రంగాల్లో అవకాశాలకు దూరమవుతున్న ముస్లింలు మైనారిటీ జిల్లా అధ్యక్షుడు : ఎండి యాకూబ్ పాషా

కలెక్టర్ దృష్టికి సమస్య ...సానుకూలంగా స్పందించిన కలెక్టర్

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /నవంబర్.11/ అక్షరం న్యూస్: జిల్లాలోని కొంతమంది తహసీల్దార్లు బీసీ-ఈ వర్గానికి చెందిన ముస్లీంలకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా సోమవారం నాడు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ దృష్టికి తీసుకెళ్ళారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా, ఉపాధి రంగాల్లో బీసీ-ఈ వర్గానికి చెందిన ముస్లీంలకు 4 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని, బీసీ-ఈ వర్గానికి చెందిన ముస్లీంలు ఓబీసీ పరిధిలోకి రానందున్న తెలంగాణ రాష్ట్రంలోని బీసీ-ఈ వర్గానికి చెందిన ముస్లీంలను కేంద్ర ప్రభుత్వం ఓసీలుగానే గుర్తిస్తుందని, దీని కారణంగా రాష్ట్రంలోని బీసీ-ఈ వర్గానికి చెందిన ముస్లీంలందరూ నియమ, నిబంధనలకు లోబడి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు పొందేందుకు అర్హులవుతారని పేర్కొన్నారు. గతంలో కూడా ఈ సమస్య తలెత్తినప్పుడు, ఆనాటి జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తో పలుమార్లు చర్చలు జరపగా స్పందించిన నాటి కలెక్టర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను పరిశీలించి బీసీ-ఈ ముస్లీంలు ఈడబ్ల్యూఎస్ కి అర్హులని జిల్లాలోని తహశీల్దార్లు అందరితో సమావేశం ఏర్పాటు చేసి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు అందించారని గుర్తు చేశారు. ప్రస్థుతం జిల్లాలోని కొంతమంది తహశీల్దార్లకు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ల జారీ పట్ల సరైన అవగాహన లేని కారణంగా అర్హులైన ముస్లీంలు ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు పొందలేక కేంద్ర ప్రభుత్వ పరిధిలోని విద్యా, ఉపాధి రంగాల్లో అవకాశాలకు దూరమవుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళటంతో స్పందించిన కలెక్టర్ జీఓలను పరిశీలించి, సర్టిఫికెట్ల జారీకి తహసీల్దార్ కు దిశా, నిర్దేశం చేస్తానని హామీ ఇచ్చారని విలేఖరులకు తెలిపారు.

# 28 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన సిపి

జ్యోతి నగర్ నవంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో పనిచేస్తున్న 1996 బ్యాచ్ లో ఎంపికైన ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, పీసీఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్ సోమవారం తో 28 సంవత్సరాల పోలీస్ సర్వీస్ పూర్తయిన సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ఐజి ని మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సిపి అధికారులతో కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ గారు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు,ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, పీసీ ఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్ లు పాల్గొన్నారు.

# బస్సుల కోసం రోడ్డుపైనే.. ఎండలో.. వానలో ప్రయాణికుల పడిగాపులు..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 12 (అక్షరంన్యూస్)

కూసుమంచి మండల కేంద్రంతో పాటు నాయకన్ గూడెం, జీళ్ళ చెరువు ఆర్టీసీ ప్రయాణికులకు నిలువ నీడ కరువవుతోంది. మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు 41 గ్రామపంచాయతీల నుండి వచ్చే ప్రజలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రయాణికులు ఎండకు ఎండుతూ..వానకు తడుస్తూ రోడ్లపైనే ప్రయాణికులు బస్సుల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. బస్టాప్‌లలో షెల్టర్ లేదు. అదేవిధంగా జీళ్ళ చెరువులో ఉన్నచోట మినీ బస్టాండ్ గత 25 యేండ్లుగా ప్రయాణికులకు నీడనిచ్చిన బస్సు షెల్టర్ నిర్వహణ లేక అధ్వానంగా మారి పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరుకుంది. మండలంలోని జీళ్ల చెరువు గ్రామంలో చిన్న తిరుపతిగా పేరుపొందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు వచ్చిపోయే భక్తులకు బస్ షెల్టర్ లేక అవస్థలు పడుతున్నారు.జిల్ల చెరువులో పూర్తిస్థాయిలో శిథిలమైన బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. అదేవిధంగా మరికొన్న చోట్ల బస్టాప్‌లలో బస్సులు ఆపక.. రోడ్ల పై పాఠశాల, కళాశాల విద్యార్థులు, ప్రయాణికులు పరుగులు తీయాల్సి వస్తోంది. మొత్తంగా కూసుమంచిలో ఆర్టీసీ ప్రయాణం ప్రయాణికులకు చుక్కలు చూపుతోంది. అసలే వర్షాకాలం తలదాచుకునే షెల్టర్ లేక ఎలా ప్రయాణించాలని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. కూసుమంచి, జిళ్ళ చెరువు, నాయకన్ గూడెం గ్రామాల్లో బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఎండకు ఎండుతూ, వానకి తడుస్తూ రోడ్లకు ఇరువైపుల దుకాణాల ముందు నిల్చొని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇదిలా ఉండగా పాలేరుకు బస్సు షెల్టర్ ఉండగా బస్టాండ్ లో పల్లె వెలుగు బస్సులు మినహాయించి ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు ఆగకపోవడం శోచనీయంగా మారింది. పాలేరులో సైతం బస్టాండు షెల్టర్ ఉన్నప్పటికీ వృద్ధులు మహిళలు, పిల్లలు, విద్యార్థులు పాలేరు రోడ్డుపైనే బస్సు ఎక్కడం దిగడం ఒక శాపంగా మారింది. పాలేరులో బస్టాండ్ ఆవరణం మొత్తం గుంతల మయంగా ఉండటంతో వర్షం వచ్చిన ప్రతిసారి ఇబ్బందిగా ఉందని, బస్ షెల్టర్ ఆవరణంలో సీసీ రోడ్లు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇప్పటికైనా టీజీ ఆర్టీసీ అధికారులు, పాలేరు ఎమ్మెల్యే, రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని కూసుమంచి మండల కేంద్రంలో నూతన బస్సు షెల్టర్ మంజూరు చేపించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

# 41 కేజీ కంటే ఎక్కువ ధాన్యం తూకం వేస్తే చర్యలు శ్రీనాథ్



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 11(అక్షరం న్యూస్)

ఓదెల మండల వరి ధాన్యం కొనుగోళ్లు పర్యవేక్షణ ప్రత్యేక అధికారి పెద్దపల్లి వ్యవసాయ డివిజన్ ఏ డి ఏ శ్రీనాథ్ సోమవారం మండల పరిధి లో నీ గుండ్లపల్లి కనగర్తి. మడక ఓదెల నాంసాని పల్లె కోలనూర్ గ్రామాల పరిధి లో నీ వరి ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెంటర్ ఇన్చార్జి లు మరియు ఏ ఈ ఓ లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. 41 కేజీ ల కంటే ఎక్కువ ధాన్యం తూకం చేయొద్దు అని సూచించారు. గన్నీ సంచులు లారీలు సమన్వయం చేసుకుంటూ రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఏ ఈ ఓ లు అనిల్, సంధ్య, రాకేష్ సెంటర్ ఇన్చార్జి లు రైతులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 12 (అక్షరంన్యూస్)

ఖమ్మం కార్పొరేషన్ గుట్టల బజార్ వాస్తవ్యులు రావూరి శ్రీనివాస రావు-అరుణ దంపతుల కుమారుడు నిఖిల్ వివాహం, ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం వాస్తవ్యులు యండపల్లి వీరయ్య కుమార్తె మౌనికతో ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ జూబ్లీపుర లోని స్వర్ణ భారతి కళ్యాణ మండపం లో వైభవంగా జరిగింది.

ఈ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వారి సతీమణి చిన్నమ్మ మరియు నామ కుటుంబ సభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకలో ఆయన వెంట వైరా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, వాకదాని కోటేశ్వర రావు, నామ సేవ సమితి నుంచి పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్, రేగళ్ళ కృష్ణ ప్రసాద్, సింగవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## అగ్రిమెంట్లేకుండామొక్కజొన్న వేసుకోవద్దు..



వైరా మండలం తాటిపూడి గ్రామంలో

విత్తన మొక్కజొన్న మీద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించిన వ్యవసాయ శాఖ....

ఖమ్మం/ వైరా నవంబర్ 12( అక్షరంన్యూస్)

రైతులు మొక్కజొన్న పంట వేసేవారు విత్తన కంపెనీ నుండి అగ్రిమెంట్ బాండ్ తీసుకొని మాత్రమే పంట సాగు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య రైతులకు సూచించారు. కంపెనీలను నియమించిన ఏజెంట్లు గ్రామాలలో కొచ్చి రైతులకు మొక్కజొన్న విత్తనాల గురించి చెప్పే మాటలను విని వారి కంపెనీ విత్తనాలు యొక్క పంట వేస్తే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని . అందుకే రైతులు ఏజెంట్లు చెప్పే మాటలు విని మోసపోవద్దని , రైతులు కంపెనీ చెందిన వివరాలు పూర్తిగా తెలుసుకొని కంపెనీ నుంచి అగ్రిమెంట్ బాండ్ తీసుకొని విత్తన మొక్కజొన్న వేస్తే అనివార్య కారణాలవల్ల పంట సాగు లో ఏదైనా లోపం జరిగి పంట దిగుబడి రాక రైతులకు నష్టం జరిగిన కంపెనీ దగ్గర అగ్రిమెంట్ బాండ్ ఉండటం వలన కంపెనీ వారి నుంచి నష్టపరిహారం పొందటానికి ఆస్కారం ఉంటుందని రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్, విస్తీర్ణ అధికారులు సపవత్ సైదులు, మేడ రాజేష్, ఆలూరి వాసంతి, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ మృతి



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 11(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామ అంగన్వాడి టీచర్ గా పనిచేస్తున్న ఏల్వాక శారద 35 సంవత్సరాలు గత 20 రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ జిల్లా ఆసుపత్రిలో చేరారు అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తీసుకెళ్లారు అక్కడ ఆరోగ్యం నయం కాకపోవడంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ కు తరలించారు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిందని తెలవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి . మృతురాలికి ఇద్దరు కొడుకులు పెద్దకొడుకు రక్షిత్ 20 సంవత్సరాలు చిన్న కొడుకు రోహిత్ 18 సంవత్సరాలు భర్త ఉన్నారు శారద గ్రామంలో అందరితో కలివిడిగా ఉండి ప్రతి ఒక్కరిని పలకరించేదని అలాంటి వ్యక్తి చనిపోయిందని తెలవగానే గ్రామంలో విషాద ఛాయలు కలుముకున్నాయి

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి...



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

అతివలు వ్యాపార రంగంలో రాణించాలి...

జిల్లా కలెక్టర్

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్)

మహిళలు నాణ్యత, నమ్మకమే బ్రాండ్ గా వ్యాపారంలో రాణించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఉన్న ఇందిర

మహిళా శక్తి క్యాంటిన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. నలుగురు మహిళలు గ్రూప్ గా క్యాంటిన్ నిర్వహిస్తున్న నిర్వాహకురాలను పలుకరిస్తూ.. వ్యాపారం సాఫీగా సాగుతుందా.. సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నాణ్యతకు ఏలాంటి లోటు రాకుండా శుచి, శుభ్రత పాటించాలని సూచించారు. ప్రభుత్వం అందించిన ఇందిర మహిళ శక్తి పథకం లబ్ది పొందారు, ఇంకనుండి నమ్మకమనే పెట్టుబడితో ముందుకు సాగి ఆర్థికంగా స్థిరపడాలని కలెక్టర్ ఆకాక్షించారు. ఇంకా వ్యాపార అభివృద్ధికి ఏలాంటి అవసరం ఉందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. క్యాంటీన్ లో కలెక్టర్ టీ త్రాగారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో ఎస్. సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు తదితరులు ఉన్నారు.

## కార్తీక మాస సోమవారాన్ని పురస్కరించుకొని బాబుల్ రెడ్డినగర్‌లో ప్రత్యేక పూజలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 11/ అక్షరం న్యూస్ : కార్తీక మాసం సోమవారాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో శివాలయానికి భక్తులు పోటెత్తారు. మహిళా భక్తులు శివాలయంలో శివలింగానికి అభిషేకం చేసి కార్తీకదీపాలు వెలిగించి మొక్కలు తీర్చుకున్నారు. కొలిచేవారికి కొంగు బంగారాన్నిచ్చే శివయ్యకు మారేడు పత్రి, పూలు, పండ్లు, కొబ్బరికాయలతో మంగళారతులు చేస్తూ పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు స్వామియే శరణం అయ్యప్ప నినాదాలు చేశారు. హర మహా దేవ్.. హర హర శివ శివ.. అంటూ పరిసర ప్రాంతాల్లో శివనామ స్మరణతో మారుమోగింది. బాబుల్ రెడ్డి నగర్ కాలనీ ఉమ్మడి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భరత్ పంతులు పూజలు నిర్వహిస్తుండటం విశేషం.

# మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 12 (అక్షరంన్యూస్)

ఖమ్మం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో పువ్వాడ నగర్ జాగృతి యూత్ అసోసియేషన్ వారు నగరంలోని స్థానిక గట్టయ్య సెంటర్ ఉపేంద్ర నగర్ లో గల కవిత డిగ్రీ మరియు పీజీ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్య వ్యాసనం, మాదక ద్రవ్య దుర్వినియోగం నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, ఎక్సైజ్ శాఖ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సర్కిల్ ఇన్ స్పెక్టర్ రాము మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటు అవుతున్న వారిలో చాలామంది విద్యార్థులే ఉంటున్నారని ఇది వారి భవిష్యత్తును చాలా దెబ్బతీస్తుంది అన్నారు. అంతేకాకుండా మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారు తమకు పట్టుపడితే శిక్ష కఠినంగా ఉంటుందని కాబట్టి విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జయశ్రీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్టు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వొచ్చని అలాంటి వారిపై ఎక్సైజ్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో మాదక దవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కవిత కళాశాలల కరస్పాండెంట్ పారుపల్లి ఉషా కిరణ్, కవిత డిగ్రీ కళాశాల డాక్టర్ సిహెచ్ రాధాకృష్ణమూర్తి, కవిత పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పారుపల్లి రాజా రాణి, నెహ్రూ యువ కేంద్రం అకౌంట్స్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ కె భానుచందర్ , కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ పి శ్రీనివాసరావు, కళాశాల బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్, యాంటీ నార్కోటిక్స్ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది,కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు కళాశాలఎన్ సి సి క్యాడేట్స్,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్లో వరుసగా భారీ అగ్ని ప్రమాదాలు

**- ప్లాస్టిక్ గోదాంలో చెలరేగిన మంటలు**

**- రూ.60 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా**

**అత్తాపూర్ ఎంఎం పహాడీలో ఆర్టీసీ స్క్రాప్ గోదాంలో మంటలు**

**- మంటలను చూసి ఒక్కసారిగా పరుగులు తీసిన స్థానికులు**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 11/ అక్షరం న్యూస్ : అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిది లోని ఆరంఘర్ లోని ఓ ప్లాస్టిక్ గోదాంలో మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఫైర్ సిబ్బంది రంగంలోకి దిగి మంటలను అదుపు చేసేందుకు యత్నించింది. సుమారు రూ.60 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుస్తుంది. పక్కన ఉన్న ఓ ప్లాస్టిక్ గోదాంలోంచి మరో గోదాంలోకి మంటలు చెలరేగాయి. వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరాంఘర్ లో సోమవారం మహీంద్రా షోరూం సమీపంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షోరూం వెనుక వైపు ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతాన్ని దట్టమైన పొగలు కమ్మేశాయి. స్థానికులు ఇచ్చిన సమాచరంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చేందుకు యత్నిస్తున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉంటాయని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. దట్టమైన పొగ కమ్ముకోవడంతో శివరాంపల్లి, ఆరాంఘర్ చౌరస్తాలో ట్రాఫిక్ కాసేపు నిలిచిపోయింది. వాహనదారులు ఫొటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా వైరల్ అయ్యాయి. బస్సుల స్క్రాప్ గోదాంలో మంటలు చెలరేగడంతో ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. దట్టమైన పొగ కమ్మేయడంతో ఆరాంఘర్ ప్రాంత ప్రజలు ఊపిరి తీసుకోలేక ఉక్కిరిబిక్కిరి అయ్యారు.

అత్తాపూర్ ఎంఎం పహాడీలో మరో అగ్నిప్రమాదం...

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్‌లో మరో అగ్ని ప్రమాదం కలకలం రేపింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఎం పహాడీలో ఆరాంఘర్ లో ఆర్టీసీ స్క్రాప్ గోదాంలో మంటలు చెలరేగాయి. ఎంఎం పహాడీలోని స్క్రాప్ గోదాంలో సోమవారం మంటలు వ్యాపించాయి. స్థానికులు ప్రాణ భయంతో అక్కడి నుంచి దూరంగా పరుగులు తీశారు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని 2 ఫైరింజిన్ల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు యత్నించారు. అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు, పోలీసులు తెలిపారు. ఇలాంటి ఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చూసిన వెంటనే అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలని, త్వరగా అక్కడికు చేరుకుని మంటల్ని ఆర్పివేసి ప్రమాద తీవ్రతను తగ్గించే అవకాశం ఉందన్నారు.

# విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి...

.. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల

నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలి..

మానవ వనరులకు ముఖ్యమైన విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ..

మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్..

ఖమ్మం /తల్లాడ నవంబర్ 11 (అక్షరంన్యూస్)



విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

సోమవారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మంలోని తెలంగాణ అల్ప సంఖ్యాకుల గురుకుల విద్యా సంస్థల (పాఠశాల, జూనియర్ కళాశాల) ఆధ్వర్యంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, మైనారిటీ వర్గాలలో ఆడ పిల్లలను బడికి పంపించాలంటే ఇబ్బంది పడే రోజుల నుంచి మన పిల్లలను చదివిస్తే తప్ప భవిష్యత్తు ఉండదు అని భావించే వరకు, పెద్ద ఎత్తున అన్ని కులాలు, మతాల వారు కలిసి విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్ట మొదటి ప్రధాని నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ఆయన పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం విద్యపై అధికంగా శ్రద్ధ వహించిందని అన్నారు. ప్రపంచంతో పోటీపడే సమయంలో మన దేశం ఆశించిన స్థాయిలో విద్యలో ప్రగతి సాధించలేదని, మానవ వనరులకు సంబంధించిన విద్య, వైద్యం పక్కాగా అమలు చేయకుంటే భవిష్యత్తు తరాలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని, దీనిని గమనించి ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మించేందుకు కలెక్టర్ అనువైన స్థలాన్ని అందించారని, దీనిని వేగంగా నిర్మించుకొని పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య అందిస్తామని అన్నారు. మనకు కేటాయించిన స్థలం లెవెలింగ్ పనులు త్వరగా ప్రారంభించాలని, రాష్ట్రంలోనే మొట్టమొదటిగా ఖమ్మం యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను పూర్తి చేయాలని, భవన నిర్మాణ పనులు జూన్, జూలై నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోనే మంచి స్కూలు రఘునాధ పాలెంలో ఉంది అనే కీర్తి మనకు రావాలని అన్నారు. సంపదలలో విద్య చాలా ముఖ్యమని, ఎంత బంగారం, డబ్బు సంపాదించిన దోచుకుంటారని, దొంగలు విద్యను దొంగలించలేరని, విద్య ప్రాముఖ్యత మనమందరం గమనించాలని అన్నారు. మన పిల్లలు చదువుకుంటే పేదరికం నుంచి శాశ్వతంగా బయట పడతామని అన్నారు. పిల్లలు బాగా చదవడం వల్ల తల్లిదండ్రులకు గర్వకారణం అవుతారని, చిన్నప్పటి నుంచి బాగా చదువుకోవడం వల్ల నేడు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఈ స్థాయిలో ఉన్నారని, ఇతరుల జీవితాలను బాగు చేసే అవకాశం వారికి లభించిందని మంత్రి తెలిపారు.

ప్రతి విద్యార్థి జీవితంలో ఒక ఆశయాన్ని ఏర్పాటు చేసుకోవాలని, గొప్ప స్థాయికి చేరుకోవాలని విద్యార్థుల సంకల్పాన్ని నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని అన్నారు. గతంలో ప్రభుత్వాలు డైట్ చార్జీలు పెంచకపోవడం వల్ల కొంత ఇబ్బంది జరిగిందని, దీనిని గమనించి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్న డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని మంత్రి తెలిపారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసి, పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్యపై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు, వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని అన్నారు. గంగా జమునా తహజీబ్ లాగా మనమంతా కలిసి జీవిస్తున్నామని, ముందు నుంచి కుల, మతాలకు అతీతంగా పిల్లలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా మైనారిటీ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ సీత మహాలక్ష్మి, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, టీచర్లు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609